ఆంధ్రప్రదేశ్  శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

**బుధవారం, ఫిబ్రవరి 13, 2008**

**నాలుగవ సమావేశము, సంపుటము 1  నంబరు 2**

**సర్వజిత్ నామ సంవత్సర మాఘ శు. 6**

**WEDNESDAY, THE 13th  FEBRUARY, 2008**

**FOURTH SESSION, VOLUME 1, NO. 2**

**24 MAGH, 1929 S.E.**

* * * * *

**శాసన పరిషత్తు, సచివాలయము**

**పబ్లిక్ గార్డెన్స్,**

**హైదరాబాద్ – 500 004.**

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్శింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| మార్షల్ | : | శ్రీ కె . సత్యనారాయణ రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎన్ . స్వతంత్ర కుమార్ |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
## బుధ వారము, ఫిబ్రవరి 13, 2008

### విషయ సూచిక

1. సభా కార్యక్రమం :
   విషయం: వాయిదా తీర్మానముల గురించి.

2. ప్రభుత్వ తీర్మానము :
   విషయం: టి.ఆర్.ఎస్. సభ్యుల సస్పెన్షన్ గురించి.

3. సభా కార్యక్రమం :
   విషయం: తెలంగాణా అంశంపై రిజల్యూషన్ గురించి.

4. ప్రభుత్వ తీర్మానము :
   విషయం: టి.ఆర్.ఎస్. సభ్యుల సస్పెన్షన్ గురించి (కొనసాగింపు).

5. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు :

6. సభా సమక్షంలో ఉంచిన పత్రము :

7. ప్రకటన :
   విషయం: గవర్నరు ప్రసంగంలో దొర్లిన ముద్రారాక్షసం గురించి.

8. ప్రకటన :
   విషయం: భారీ వర్షాల వలన కలిగిన నష్టం గురించి.

9. ప్రకటన :
   విషయం: శంఖారావం పేరిట ఎం.పి.టి.సి. సభ్యులు జరిపిన ఉద్యమం గురించి.

10. గవర్నరు ప్రసంగంపై చర్చ (కొనసాగింపు) :

11. అనుబంధము.

* * * * *

**ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL**.
( The House assembled at 10.00 a.m.)
**( Mr. Chairman in the Chair)**
**(Wednesday the 13th February, 2008)**

MR. CHAIRMAN : Question No.1. Minister for Labour.

<u>సభా కార్యక్రమం (వాయిదా తీర్మానములను గురించి)</u>

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, ఒక అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాను. తెలంగాణా అంశంపై తీర్మానాన్ని చేసి ఈ సభ ఆమోదించాలని కోరుతున్నాను

MR.CHAIRMAN : Tomorrow

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : గవర్నర్ గారి ప్రసంగంపై చర్చించేప్పుడు మాట్లాడవచ్చు.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, ఈ సభ తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు తీర్మానం చేసి పంపించాల్సిందిగా కోరుతున్నాను. మూడు కోట్ల తెలంగాణా ప్రజలకు సంబంధించిన అత్యంత ముఖ్య మైన అంశం ఇది. సభలో అందరి సభ్యుల మద్దతును కోరుతున్నాను. కాంగ్రేస్ పార్టీ తప్ప మిగతా అన్ని పార్టీల వారు మద్దతు ఇచ్చారు.

MR.CHAIRMAN: I am not allowing

(అంతరాయం)

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, కాంగ్రేస్ పార్టీని, వారి ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తు న్నాను. తెలంగాణా ప్రజల ఆవేదనను అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

MR.CHAIRMAN: You tell me how I should go. Whatever you want, you said . That is enough. I am not allowing further. Let everybody know here.

(అంతరాయం)

(జై తెలంగాణా, జై జై తెలంగాణా అంటూ టి.ఆర్.ఎస్. సభ్యులు నినాదాలు చేశారు. మిస్టర్ ఛైర్‌మెన్ పోడియం వద్ద బైఠాయించారు.)

MR.CHAIRMAN: Anybody from the Government?

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, తెలంగాణా మిత్రులు తెలంగాణా కావాలని చెపుతున్న విషయం మనందరకు తెలుసు. టి.ఆర్.ఎస్. కాంగ్రేస్ పార్టీ రెండూ కలిసి ఎన్నికలప్పుడు ప్రజల ముందుకు వెళ్లాము. ప్రజలు గెలిపించారు. దాని తరువాత, టి.అర్.ఎస్. కాంగ్రేస్ పార్టీ హై కమాండ్ యు.పి.ఏ. ఛైర్ పర్సన్ సోనియా గాంధీ గార్ని సమస్యను పరిష్కరించమని విజ్ఞప్తి చేశాము. మా కౌన్సిల్ సభ్యులతో మనవి చేసేది ఏమంటే, అక్కడ యు.పి.ఏ. ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ గారి డెసిషన్

వచ్చే వరకు మీరు వేచి చూడండి. ఆమె డెసిషన్ ఎట్లా ఉంటుందో చూద్దాము. దయచేసి మీ మీ స్థానాలకు వెళ్లి కూర్చోవాలని కోరుతున్నాను.

MR.CHAIRMAN: I cannot allow any discussion. I am not allowing. Nothing will go on record.

(జై తెలంగాణా, జై జై తెలంగాణా అంటూ టి.ఆర్.ఎస్. సభ్యులు నినాదాలు చేశారు.)

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ : ఇస్యూ గత నాలుగు సంవత్సరాలుగా సోనియాగాంధీ గారి దగ్గర ఉంది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : యు.పి.ఏ. ఛైర్ పర్సన్ గారు ప్రణాబ్‌ముఖర్జీ గారితో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. మనకు చాలా రాష్ట్రాల్లో ఇటువంటి సమస్యలు ఉన్నాయి. రాష్ట్రంలో ఒకవైపు అకాల వర్షాల వల్ల రైతాంగం నష్టపోయింది. ముందు క్వశ్చన్ అవర్‌ని పూర్తి చేసుకొందాము.

శ్రీ కపిలవాయిదిలీప్‌కుమార్ : ముందు తెలంగాణా అంశమ్మై రెజొల్యూషన్ చేయాలి.

MR. CHAIRMAN : Whatever you are saying, will not go on record.

<u>ప్రభుత్వ తీర్మానము (టి.ఆర్.యస్. సభ్యుల సస్పెన్షన్ గురించి )</u>

Shri Mohd. Ali Shabbir: Sir, I beg to move:-

" That Under Rule 308 of Ad-hoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, the following Members named be suspended from the House to-day.

1. Sri Kapilavai Dileep Kumar.
2. Sri H.A. Rahman."

(అంతరాయం)

ఉ. 10.10

( గౌరవ టిఆర్ఎస్ సభ్యులు శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ మరియు శ్రీ హెచ్.ఎ. రహమాన్‌లు తెలంగాణా ఇష్యూపై సభలో మంత్రి షబ్బీర్ అలీ గారు తెలిపిన ప్రకారం ఒక తీర్మానం ప్రవేశ పెట్టవలసిందిగా డిమాండు చేస్తూ ఛైర్మన్ పోడియంలో కూర్చున్నారు.)

MR.CHAIRMAN : I am appealing both of you Mr. Dilip Kumar and Rahman. Please resume your seats. Hon'ble Minister has given his reply also. Let the House go on properly. Yesterday also you have done like this. This House should go on properly. There are so many issues to-day . You cannot dictate.

(Sri H.A.Rahaman and Sri Dilip Kumar were raising slogans 'Jai Telangana' 'Jai Jai Telangana, 'We demand Telangana Resolution')

MR. CHAIRMAN : Please go back to your seats . Please resume your seats.

(Interruptions)

Tomorrow is the non-official day. You can come with a resolution for discussion. I will allow your non-official resolution.

(Interruptions)

You cannot interrupt the House like this.

(Interruptions)

You cannot disturb the House. You cannot dictate .

(Jai Telangana – Jai Jai Telangana Interruptions)

MR.CHAIRMAN : The House is adjourned for ten minutes..

(At 10-13 a.m. The House was adjourned for ten minutes.)

ఉ.10.30

(The House Re-Assembled at 10-35 a.m. with Mr. Chairman in the Chair)

**సభా కార్యక్రమము (తెలంగాణా అంశంపై రిజల్యూషన్ గురించి)**

Mr.CHAIRMAN: Mr.H.A. Rahaman please resume your seat.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్: అధ్యక్షా, మా రిక్వెస్ట్ ఏమిటంటే, మినిష్టర్‌గారు ప్రభుత్వం యొక్క వైఖరేమిటో, స్టాండ్ ఏమిటో స్పష్టంగా చెప్పారు. అదే రెండు ముక్కలు ఒక రిజల్యూషన్ రూపంలో పాస్ చేయించండి, చాలా సంతోషిస్తాం.

శ్రీ డి.యస్.రెడ్యానాయక్: అధ్యక్షా, రిజల్యూషన్ ఎలా ఇస్తారు?

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్: ఎందుకు ఇవ్వరు? ప్రభుత్వం స్టాండ్ అయ్యిందని మంత్రిగారు చెప్పారు కదా, సోనియా గాంధీ గారి చేతులలో ఉంది అన్నారు. రెండు, మూడు నెలల్లో తేల్చండి. నాలుగు ఏళ్లు అయ్యింది సార్.

(అంతరాయం)

మిష్టర్ ఛైర్మన్: మీరు వినండి, మీరే చెపుతున్నారు. You are directing your Leader. This is too much on your part. Please take your seat.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, యాక్చువల్‌గా మంత్రుల స్టాండ్ ఏమిటో లోకానికి తెలుసు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ. ఈ జాతీయ పార్టీ జాతీయ నాయకత్వం ప్రకారంగా పనిచేస్తోంది. వివాదం వచ్చినప్పుడు బహుశా మా మిత్రులు చెప్పి ఉంటారు. 2004 ఎన్నికలకు ముందే తెలంగాణాను విభజించాలని, టి.ఆర్.యస్ గాని మరి కొందరు గాని కోరినప్పుడు. ఈ సమస్యని మనం ఇలా తేల్చుకోవడానికి సాధ్యం కాదు. కేంద్రంలో ఉన్న, సోనియా గాంధీ గారి పైన మాకు కూడా విశ్వాసం ఉంది. ఆమెగారికి అప్పగిద్దామని, ఇరు పక్షాలు అంగీకరించి అప్పగించడం జరిగింది.

అధ్యక్షా, ఇద్దరి మధ్య గాని, రెండు గ్రూపుల మధ్య గాని, ఏదైనా చిక్కుగాని, ఏ తగాదా వచ్చినా. ఒక మధ్యవర్తిని పెట్టుకుంటాం, ఆ మధ్యవర్తి తీర్పు ఇవ్వాలి. ఒకవేళ ఆలస్యం జరుగుతూ వుంది. ఇరుపక్షాలలో ఎవరికి కావాలంటే వాళ్లు వెళ్లి అమ్మ ఆలస్యం జరుగుతుంది. త్వరగా ఇవ్వండని చెప్పడం యుక్తంగా ఉంటుంది, గౌరవప్రధంగా ఉంటుంది. అలా కాకుండా, ఒక వేళ మీరు వ్యవహరించినా, మేము కాంగ్రెస్ పార్టీ వాళ్లము ఇది ఒక అఖిల భారత పార్టీలో పనిచేసే రాష్ట్ర శాఖ. మేము ఏలా చేస్తాము? కనుక మీరు అడుగుతూ, ఇక్కడ తీర్మానం చేయాలంటున్నారు. ఇక్కడ ఈ హౌస్‌లో తీర్మానం చేయడం సాధ్యం కాదు.

ఎందుకని అంటే, అక్కడ ఒక శాసన సభ ఉంది. అక్కడ ఈ సమస్య చర్చకు వస్తుంది. ప్రభుత్వం ఇక్కడ తీర్మానాన్ని ప్రవేశపెట్టి చెప్పడం కాదు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇటీవల ఢిల్లీ వెళ్లినప్పుడు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీగారిని కలిసి, ఈ సమస్యను వివరంగా డిఫరెంట్ యాంగిల్స్‌లో ఉన్నటువంటి సమస్యలన్నింటిని వివరించి. చివరికి అంతిమంగా మీరు ఏ నిర్ణయం చేస్తే, ఆ నిర్ణయానికి బద్ధులమని చెప్పారు. ఇది మా వైపు నుంచి స్టాండు. అంతకు మించి జాతీయ పార్టీగా రాష్ట్ర శాఖగా, ఒక మా అధ్యక్షురాలికి ఈబాధ్యత అప్పగించిన తరువాత, ఆమె ఇచ్చే తీర్పుకొరకు వేచిచూడకుండా, ఆమెకు సలహా ఏదైనా చెప్పవలసి వస్తే, వెళ్లిచెప్పాలే తప్ప, బహిరంగంగా, మేము డిసైడ్ చేయడం మాకు సాధ్యం కానటువంటి మాట.

అందుకని దయచేసి నేను కోరేది ఏమిటంటే, దిలీప్ కుమార్ గారిని గాని, వారిని గాని. కార్యక్రమాలను జరుపుతూ వుంటే, మీరు మీ గళం విప్పవచ్చు. మీ యాంగిల్ మీరు మాట్లాడ వచ్చు. ఎవరూ అభ్యంతరం చెప్పరు. గవర్నర్ గారి ప్రసంగం మీద ధన్యవాదాలు చెప్పే సందర్భంలో మీ ఆలోచన పటిష్టంగా చెపితే, ప్రజలందరికీ తెలుస్తుంది. అలాకాకుండా, కార్యక్రమాలకు అడ్డుతగులుతూ, సభాసమయాన్ని వృధా చేసుకుంటూ వుంటే మిగిలిన సభ్యులందరు ఎంత ఆవేదన పడతారో, దయచేసి అర్థం చేసుకోండి. ఇద్దరం, ముగ్గురం ఉండేది కాదు. కొంతమంది సభకు అంతరాయం కలిగించే ప్రయత్నం చేస్తే, మిగిలిన వారికి చాలా మనోవేదన ఉంటుంది. అందువల్ల, దయచేసి నేను మరోసారి అప్పీల్‌చేస్తున్నాను. మీరు కూర్చోండి, గవర్నర్ గారి ప్రసంగం మీద మాట్లాడే అవకాశం మీకు వచ్చినప్పుడు, మిమ్ములను ఎవరూ అడ్డుకోరు. మీ వాదనను పటిష్టంగా, ఇంకా ప్రిపేరై వినిపించండి, మాకు అభ్యంతరం లేదు. కాని ఇప్పుడు మాత్రం కో–అపరేట్‌చేయమని కోరుతున్నాను.

ఉ: 10.40

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్: - Sir, ఒక వ్యక్తి ఈ సభలో ఉన్న వాళ్ల హక్కులకు భంగం కలిగితే కూడా ఈ సభ మొత్తం యావత్ స్థంబించవలసిన అవసరం ఉంది . ఒక్కళ్లా, ఇద్దరా అన్నది సమస్య కాదు . ఈ అంశం అన్నది గత నాలుగు అయిదు సంవత్సరాలుగా అని రెడ్యానాయక్‌గారే అన్నారు. మీద్వారా వారికి కూడా ఈ విషయం నాలుగు ఏళ్లు అయిందని తెలియజేస్తున్నాను. వాళ్లే ఒప్పుకుంటారు మేమిద్దరం కలసి కండువాలు కప్పుకొని ఈ రోజు ఈ ప్రభుత్వం ఫార్మ్ కావడానికి కారణం మీరు మేము కలిసి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాము. కేంద్రంలో కూడా అధికారంలోకి

వచ్చాము. అటువంటి సందర్భంలో.......(అంతరాయం) మధ్యవర్తి చేతిలో ఉందంటే తెలంగాణా ప్రజలు విశ్వసిస్తారా మమ్మల్ని? మమ్మల్ని ఇక్కడ మాట్లాడమని పంపింది కేవలం తెలంగాణా అంశం గురించి మాట్లాడమని పంపారు .

మిస్టర్ ఛైర్మన్: ఎవరి వ్యూస్ వాళ్లు చెప్పుకుంటున్నారు, ఇక్కడ చాలా వ్యూస్ ఉన్నాయి .

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్: -Sir, వేరే చర్చించకూడదని మేము అనడం లేదు. ఈ సభ అంటే మాకు గౌరవం వుంది. అంత మాత్రం చేత ఈ సభలోపల తెలంగాణా వాదన వినిపించకూడదు.

(అంతరాయం)

MR. CHAIRMAN: Please resume your seat. మీకు చాలా అవకాశం ఇచ్చాను . మీరు సభా సంప్రదాయాలను పాటించండి. మీరు సభా సంప్రదాయాలను గౌరవించి సభ సజావుగా జరుగడానికి మీరు తోడ్పడాలని మళ్లీ మీ ఇద్దరు సభ్యులను కోరుతున్నాను. నేను వీరభద్రరావుగారి ఒపీనియన్ తీసుకుంటాను . మీరు చెప్పండి Leader of the house.

శ్రీ దాడి వీరభద్రరావు:- Sir, ఇప్పటికే చాలా సమయాన్ని ఇవ్వడం జరిగింది .

(అంతరాయం).

శ్రీ దాడి వీరభద్రరావు:- మీరు ఒక్కొక్క పర్యాయం అనుమతించిన తర్వాత కూడా మైకు రావడం లేదు . అందుచేత అది రికార్డులోకి వెల్తుందో లేదో అన్న సందేహం అందరికీ కలుతుంది . That should be rectified. ఇప్పటికే టి.ఆర్.యస్ సభ్యులు ప్రొటెస్టు తెలియపరచడం కోసం అక్కడ కూర్చున్నారు . దాని మీద మీరు చర్చించదల్చుకుంటే ఎప్పుడు చర్చిస్తారు? చర్చించడానికి ప్రభుత్వం ముందుకొస్తుందా అన్నది చెప్పాలి. లేదు వారు అటువంటిదీ ఏమీ లేదు అని అంటే సభను సజావుగా ఇప్పుడు క్వశ్చన్ అవర్‌ను కూడా జరిపించడానికి తగినటువంటి చర్యలు తీసుకోవాలి . దానికి తగిన విధంగా టి.ఆర్.యస్ సభ్యులు కూడా సహకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు :- అధ్యక్షా, ప్రజెంటరీ స్క్రీన్ చేసే టైము కాదు ఇది, సభ జరగాలి. Already రోశయ్యగారు రాక పూర్వమే ఇక్కడ బాధ్యత వహించేటటువంటి మంత్రిగారు resolution మాముందు పెట్టారు, అది ఇద్దరు సభ్యులను సస్పెండ్ చేయాలని for today, it has been moved కాకపోతే మీరు ఫైనల్ డెసిషన్ తీసుకోవాలి.

మిస్టర్ ఛైర్మన్:- నేను మళ్లీ అప్పీలు చేశాను కదా?

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు :- Sir ఇప్పుడు మన ముందు ఉన్న సమస్య సభను జరపడం, తెలంగాణా రిజొల్యూషన్ పెడితే మేం కూడా వచ్చే వాళ్లం . కానీ ఒత్తిడి చేసి లేకపోతే సభలో resolution పెట్టే ఇది మాపార్టీకి కూడా ఆదేశాలు లేవు . అందుకని ఆ సమయం సందర్భాన్ని బట్టి ఆ పార్టీ react అవుతాయి. Today they are politically doing it. ప్రచారం కోసమని భావించడం లేదు. అందుకని మన కర్తవ్యం మనం నిర్వహించాల్సిందే. సభను జరుపవలసిన బాధ్యత అందరి మీద వుంది .

మేమంతా దానికి కట్టుబడి వుంటాము. ఎందుకంటే ఆ తీర్మానం ప్రకారంగా resolution accept చేసి పంపించడం ఒకటే మార్గం సభ జరగాలంటే ఇక వేరే రెండవ ఆప్షన్ మీకు గాని మాకు గాని ఉందని మేము అనుకోవడం లేదు .

جناب ایچ ۔اے۔رحمان: چیرمین صاحب! کیا آپ ہمیں آج ایک دن سسپنڈ کریں گے؟ اگر پورے چالیس دن ہم ایسا ہی کریں گے تو کیا پورے چالیس دن آپ ہم کو سسپنڈ کریں گے؟

శ్రీ చేరుపల్లి సీతారాములు :- అధ్యక్షా, టిఆర్‌యస్ మిత్రులు నిన్ననే నిరసన తెలియజేయడం జరిగింది. ఈ రోజు కూడా వారి అభిప్రాయం చెప్పారు . కాని సభను మనం పిఎసిలో అనుకున్న విధంగా నడపడం మంచిది, ఆ విధంగా వారు సహకరించాలి, మీరు సభను నడిపే విధంగా ప్రయత్నం చేయాలి. ముఖ్యంగా కాంగ్రెస్, టిఆర్‌యస్ వాళ్లు ఇద్దరు ఆడుతున్న నాటకం ఇది . ఈ నాటకంలో ఇతరులందరు బలై పోయే పరిస్థితి ఉంది.

(అంతరాయం)

శ్రీ దాచూరి రామిరెడ్డి :- అధ్యక్షా అన్ని పార్టీలకు రాజకీయ అజెండా వుంటుంది. కొంత మందికి తెలంగాణా రాజకీయ అజెండా అయితే కొంత మందికి సమైక్యవాద అజెండాగా ఉంటుంది . అందుకని ఎవరి అజెండా కొరకు వాళ్లు సభను కనుక ఇలాగే disturb చేయాలనుకుంటే మేము మా అజెండా కొరకు కూడా రేపు ఇంకొక సందర్భాన్ని పురస్కరించుకొని డిస్టర్బ్ చేయగలం . అందుకే రాజకీయ అజెండా ఎప్పుడు మాట్లాడాలో, ఎలా మాట్లాడాలి అనే దానికి ఒక పద్ధతి ఉంది . దాని ప్రకారం పాటించి సభ నియమావళి ప్రకారం జరిగేటట్లు చూడండి లేకపోతే కేవలం ఈ అంశం మీద ఇప్పుడు గంట సేపు టైం వేస్టు ఏంటి? అనేక రకాలైన ముఖ్యమైన ప్రశ్నలు వచ్చి ఉన్నాయి. ఇంకా ఇదే గనుక జరిగితే మా అజెండా అంతా కొలాప్స్ అయి పోతుంది. కాబట్టి మీరు బి.ఎ.సిలో అనుకున్నట్లు పాటించేటట్లుగా గట్టిగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

Sri. B.KAMALAKAR RAO :- Mr.Chairman, I appeal to the Hon'ble members of TRS to co-operate with the House, because you have given enough time and you have also asked them to come, prepare tomorrow with a resolution, that is an opt solution for the problem of today and Sri Shabbir Ali also has promptly given favourable response. Keeping in view of the favorable response from the Minister, keeping in view the Chairman's directive to come, prepare. Tomorrow with a resolution, I request the Hon'ble Members to resume their seats.

Sri. KAPILAVANI DILIP KUMAR :- We have also given four years time. తెలంగాణ అంశం మీద సోనియాగాంధీగారు పెదవి విప్పి వుంటే ఈ ప్రమాదం వచ్చి వుండేది కాదు . ఒక్కనాడు కూడ పెదవి విప్పకుండా వధ్యవర్తిత్వం ఏంటి సార్? ప్రణామ్ ముఖర్జీ కమిటీ అటక ఎక్కించారు .

(అంతరాయం)

(టిఆర్‌యస్ సభ్యులు జై తెలంగాణా, జై జై తెలంగాణా అని నినాదాలు చేశారు . )

**ప్రభుత్వ తీర్మానము**

(టి.ఆర్.ఎస్. సభ్యుల సస్పెన్షన్ గురించి)
(కొనసాగింపు)

SRI MOHAMMED ALI SHABBIR: Sir, I beg to move:

"That u/r 308 of the adhoc rules of procedure and conduct of business in the APLC, the following Members be suspended from the service of the House for today".

1.Sri K. Dileep Kumar
2. H.A. Rahaman

MR.CHAIRMAN : Motion moved . The question is :

"That U/r.308 of the adhoc rules of procedure and conduct of business in the APLC, the following Members be suspended from the service of the House for today".

1.Sri K. Dileep Kumar
2. H.A. Rahaman

(Pause)

The Motion was adopted and the following Members were suspended from the service of the House for that day.

1.Sri K. Dileep Kumar
2. H.A. Rahaman

ఉ.10.50

MR. CHAIRMAN : Now, the first question, మిస్టర్ దాడి వీరభద్రరావుగారు.

**నక్షత్ర గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు**

**ఒరిస్సా నుండి కార్మికుల వలస**

ప్రశ్న నెంబరు. 11 (1191) ః సర్వశ్రీ దాడి వీరభద్రరావు, అనుముల రేవంత్‌రెడ్డి, బొమ్మిడి నారాయణరావు, వెంకట శివారెడ్డి ముండ్ల.

గౌరవనీయులైన కార్మిక, ఉపాధి కల్పన, ఫ్యాక్టరీలు, బాయిలర్ల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ ) మన రాష్ట్రమునకు నిర్మాణ కార్మికుల వలసపై Orissa ప్రభుత్వం ఆంక్షలు విధించిన విషయం వాస్తవమేనా ;

(ఆ) అయినచో, ఆ ఆంక్షలను తొలగించడానికై Orissa ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపడానికి తీసుకున్న చర్యలేవి ?

కార్మిక శాఖా మంత్రి (శ్రీ జి. వినోద్) :

(అ ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, Orissa నుండి లేబర్ చాలా మంది బ్రిక్ ఇండస్ట్రీలో పనిచేయడానికి, బిల్డింగ్ ఇండస్ట్రీలో కన్‌స్ట్రక్షన్ యాక్టివిటిలో పనిచేయడానికి ముఖ్యంగా విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ప్రాంతాల్లో పనిచేయడం జరుగుతుంది. వారు ఇటీవల వచ్చినపుడు Orissa నుంచి పోలీసులు వచ్చి ఇక్కడ పనిచేస్తున్నటువంటి వారినందరిని బలవంతంగా తీసుకుపోవడం జరిగింది. అంతే గాక వారినెవరైతే engage చేసి, ఆ బ్రిక్ ఇండస్ట్రీస్ నడుపుతున్నారో వాళ్లలో కొంతమందిని అరెస్టు చేయడం కూడా జరిగింది. ప్రభుత్వ యంత్రాంగం ఇక్కడ నుండి కొంత మంది అధికారులని ముఖ్య మంత్రి గారిని కలిసిన తరువాత వారికి అధికారికంగా చెప్పడం, అధికారులు Orissa అధికారులతో సంప్రదింపులు చేయడం కూడా జరిగాయి. Orissa అధికారులతో కూడా మాట్లాడి అరెస్టులు జరిగిన వారిని కూడా తిరిగి విడిపించేటటువంటి చర్య తీసుకోవడం కూడా జరిగింది. అది ఇప్పటికి కూడా permanent గా అది solve అవ్వలేదు. అందు చేతను Orissa నుంచి వచ్చేటటువంటి కార్మికులకి ఇక్కడ వచ్చినపుడు వారికి రావడానికి ఇబ్బంది లేకుండా చేయడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా? అదే విధంగా వారు engage చేసినటువంటి బ్రిక్ ఇండస్ట్రీస్ వారుగాని, ఇతర construction activitiesలో వున్నటువంటి వారు గాని, engage చేసినటువంటి ఓనర్సుకి లా అండ్ ఆర్డర్ problem గాని రాకుండాగాని, లేదంటే Orissa రాష్ట్ర ప్రభుత్వం వారు పెట్టినటువంటి కేసులకు బలైపోకుండా,ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా?

శ్రీ జి.వినోద్ : Sir, inter-state migrant workers గురించి మన సభ్యులు చెప్పినపుడు Orissa Government నుంచి మనం interact చేస్తున్నాం . ఇక్కడ contractors ఎవరన్న తీసుకువచ్చేదానికి ఎందుకంటే వాళ్లు బేసిక్‌గా ఒక particular period లోనే వచ్చి పనిచేస్తారు sometime in October to April. వీళ్లకు minimum wages, గవర్నమెంటు తరుపున యే రిక్వెస్టు వచ్చిన కూడా ప్రత్యేకంగా లేబర్ అక్కడినుంచి కలహంది అనే ఏరియా నుంచి బొల ంది అనే డిస్ట్రిక్ట్ నుంచి ప్రత్యేకంగాకొంత మంది అధికంగా లేబర్స్ వస్తున్నారు. అది చాలా బ్యాక్‌వర్డు డిస్ట్రిక్ట్. అక్కడి నుంచి వాళ్లు వచ్చినపుడు, ఇక్కడ ఏ సమస్యలు వచ్చిన కూడా కొంత మంది కాంట్రాక్టర్స్ తెప్పించుకుంటున్నారు, వారికి working conditions గురించి ప్రత్యేకంగా మా డిపార్టుమెంటు అధికారులు సమస్యల పరిష్కరిస్తున్నారు, Orissa గవర్నమెంటు Officialsని కాంటాక్టు చేస్తున్నారు. వారిలో కొంత మంది వస్తున్నారు, కొంత మంది రావడం లేదు. ఇప్పుడు వాళ్లను ప్రత్యేకంగా తీసుకురావడానికి కూడా ఏవిధమైన objection లేదు ఆంధ్రప్రదేశ్‌కు గాని. వాళ్లు పనిచేసుకునే వృత్తి భుక్తిని గురించి వారి కున్న talentని utilise చేసుకునేందుకే ఈ మూమెంట్‌లో వస్తున్నారు. ప్రస్తుతానికైతే, ఇక్కడున్న లేబర్ డిపార్టుమెంటు, 1,235 establishmentను రిజిష్టరు చేసింది. 159 మంది కాంట్రాక్టర్లు వున్నారు. 1,32,000 మంది migrant workers వచ్చారు. వారు ప్రత్యేకంగా పనిచేసే కార్యాక్రమాలు వున్నాయి. కొన్ని సందర్భాల్లో వారు కంప్లెంటు ఇచ్చినపుడు Orissa Government వాళ్లు యాక్షన్ తీసుకున్నారు, దాని గురించి కూడా రాష్ట్ర ప్రభుత్వం వారితో ఇంటరాక్ట్ చేస్తూ, coordinate చేస్తూ, వారితో వివిద రూపములో కూడా solution రావడానికికూడా work out చేస్తున్నారు.

శ్రీ దాడి వీరభద్రరావు: Sir, ముఖ్యంగా ఇక్కడ ఈ రాష్ట్రములో బ్రిక్ రేటు కూడా బాగా విపరీతంగా పెరిగిపోయినవి,ఈ కారణం వలనే, బ్రిక్ తయారు చేసేటటువంటి talented people వాళ్లు మాత్రమే వున్నారు. ఇక్కడున్నటువంటి వాళ్లు ఇంకా training కాలేదు. దాని తాలుకూ వారికి పర్యవసానంగా వారి వర్కర్స్‌కి సెక్యూరిటి లేక పోవడం, ఓనర్సుకు సెక్యూరిటి లేక పోవడంతో production తగ్గిపోయింది. production తగ్గిపోవడంతో రేట్లు విపరీతంగా పెరిగినవి, construction activity రేటు కూడా పెరిగిపోయింది. కాబట్టి దీన్ని పబ్లిక్ ఇంటెరెస్టు క్రింద తీసుకోవాలి, ఎవ్వరో కాంట్రాక్టర్ విషయమని, లేకపోతే ఇండస్ట్రి విషయమని కాకుండా, పబ్లిక్ ఇంటెరెస్టు క్రింద తీసుకొని మీరు దానికి తగినటువంటి చర్యలు constant గా తీసుకుంటే తప్ప, వారికి protection వుండదు. ఆవిధంగా constant గా చర్యలు తీసుకోవాలని మేము కోరుతున్నాం .

శ్రీ జి.వినోద్ : Sir, ఏ migrant labourకు మన ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి పనిచేసుకోవడానికి ఏవిధమైన ఇబ్బంది లేదు. They are always welcome. వాళ్లు ఎప్పుడొచ్చి పనిచేసుకోవాలన్న కూడా కాంట్రాక్టరు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడన్న ఎవ్వరైనా గాని కంప్లైంటు ఇచ్చినపుడు, వాళ్లకు ఏ రూపములో protection కావాలన్న, minimum wages కావాలన్న, వారికి ఎటువంటి protection అయితే, Health Scheme అయితే నేమి,వాళ్లకు work completion కొరకు కూడా వారికి ఏ facilities కావాలన్న, మీరన్నది fact. అక్కడున్న talentని మనం rightfulగా utilise చేసుకుని, ఇప్పుడు మన దగ్గర construction activity కూడా పెద్ద యెత్తున పెరిగింది. ఆంధ్రరాష్ట్రమున కూడా ఈ construction activity ఇంత పెద్ద యెత్తున పెరిగినందుకు బ్రిక్ రేటు కూడా పెరిగింది, ఇది fact. ఈ వర్కర్స్‌ను తీసుకువచ్చిన తరువాత వారు పనిచేసుకునేందుకు, They are always welcome, రాష్ట్ర ప్రభుత్వం నుండి Orissa Governmentతో మాట్లాడి ఏరూపకంగా ఈ సమస్యను పరిష్కరించాలని ఆలోచిస్తున్నాం. Contractorsను ఒక రెప్రజింటేషన్ మా కమీషనర్ ఆఫీసులో ఇవ్వమనండి, He will take it up with concerned authorities and see that they get justice, it will be done according to their convenience.

శ్రీ బి.రాధాకృష్ణ య్య : గౌరవ సభ్యుడు చెప్పినట్లు ఇక్కడ లేబరు లేక, దొరకక కాదు, ఇది క్రొత్త కాదు సార్, ఒరిస్సా నుండి ఇక్కడికి రావడం, కాంట్రాక్టర్సు, మినిమమ్ వేజస్ కాని, లోకల్‌గా ఈరాష్ట్రంలో వున్నటువంటి లేబరు, వాళ్లకి మినిమమ్ వేజస్ కూడా పే చేయకుండా, exploit చేయడానికి, బయటి నుండి బ్యాక్‌వర్డ్ జిల్లాల్లో ఏరుకుని, ఇక్కడకు తీసుకొని వచ్చి, లేబరర్స్‌ని exploit చేస్తున్నారు.లేబరర్స్ దొరకకకాదు, స్కిల్డ్ లేక కాదు.

మిస్టర్ ఛైర్మన్ : Orissa Government ఆంక్షలపైన క్వశ్చన్, మీరేమో జనరల్‌గా అడుగుతున్నారు. అదేమి డిసైడ్ కాదు.

శ్రీ బి.రాధాకృష్ణ య్య : కాంట్రాక్టర్సు exploit చేయడానికి తీసుకువెళ్లుతున్నారు. వాళ్ల లేబరును అలవ్ చేస్తే, ఇక్కడ లేబరు నష్టపోతున్నారు.

శ్రీ జి.వినోద్ : Sir, intention is very clear. మన లేబరుకు ఎక్కడా ఇబ్బంది లేకుండగా ఒరిస్సా లేబర్ వాళ్ల దగ్గర వున్న టాలెంట్ యుటిలైజ్ చేసుకోవడానికి ప్రత్యేకంగా ఇని ఆరు నుండి ఎనిమిది మాసాల పిరియాడికల్ వర్క్‌మెన్‌షిపు వున్నది. ఒక వేళ మన లేబరుకు ఏమన్నా ఇబ్బంది

అవుతున్నదా అంటే వాళ్లను మన వాళ్లను కంబైండుగా తీసుకునే కెపాసిటిని చాలా పెద్ద యెత్తున అందుబాటులో వుంది. ఇప్పుడు కన్‌స్ట్రక్షన్ కు అవసరమైన బ్రిక్ వున్నది . demand is high. మన వాళ్లు పనిచేసుకుంటామంటే వారికి ఏ విధమైన ఇబ్బంది కలుగకుండా, మా డిపార్టుమెంటు ద్వారా ఏమి సపోర్టు కావాలన్న అది ఇప్పిస్తాము.

**పురపాలక సంఘాలచే గ్రంథాలయ రుసుము వసూలు**

ప్రశ్న నెం. 12 (946)

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:-

(అ)మునిసిపాలిటీలు ఇంటి పన్నుతో పాటు లైబ్రరీ సెస్సును వసూలు చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ)అయితే, లైబ్రరీ సెస్సు మొత్తాలను ఏ సంవత్సరం వరకు ప్రభుత్వానికి జమ చేయడమయింది;

(ఇ) లైబ్రరీలను పటిష్ట పరిచేందుకోసం మిగిలిన సెస్సు మొత్తాన్ని ప్రభుత్వానికి చెల్లించేటట్లు చూసేందుకోసం తీసుకుంటున్న చర్య లేమిటి?

మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారి (శ్రీ కోనేరు రంగారావు).

(అ) సమాధానం అవునండి.

(ఆ)లైబ్రరీ సెస్సును 2006-07 సంవత్సరం వరకు పాక్షికంగా పౌర గ్రంథాలయాల శాఖ డైరెక్టరుకుచెల్లించడమయింది.

(ఇ) 31.3.2007 వ తేదీ వరకు ఏర్పడ్డ లైబ్రరీ సెస్సు బకాయిలను స్థానిక సంస్థలకు బకాయివున్న గ్రాంట్లు నుండి ప్రభుత్వం చెల్లిస్తుంది.పట్టణ స్థానిక సంస్థలు 1-4-2007 వ తేదీ నుండి వారి స్థాయిలో నెలవారీ ప్రాతిపదికపై లైబ్రరీ సెస్సును బదిలీ చేయాలి.

శ్రీ గిడుగు రుద్రరాజు : అధ్యక్షా, ఈ ఆంధ్రప్రదేశ్ లైబ్రరీస్ యాక్ట్ 1960, క్లాజ్ 20 ప్రకారం రాష్ట్రంలో వున్నటువంటి మునిసిపాలిటిలో గాని, కార్పొరేషన్‌లో గాని, పంచాయితీలో వున్నటువంటి అన్ని గ్రంథాలయాలకు సంబంధించినటువంటి సెస్సు వసూలు చేసేటటువంటి అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి వుంది. దాంట్లో క్లాజ్ 20 సబ్ సెక్షన్ 2, సబ్ సెక్షన్ 3 ప్రకారం ఈ వసూలు చేసినటువంటి సెస్సుని తిరిగి మళ్లీ వాళ్లకు లైబ్రరీస్‌కు చెల్లించవలసినటువంటి అవసరం వుంది. 2005లో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ఉత్తర్వులు జారీ చేసింది. దాని ప్రకారం ఈ వసూలు చేసినటువంటి మొత్తాన్నంతా కూడా డైరెక్టర్ ఆఫ్ లైబ్రరీస్ డైరెక్టుగా జమ చేయమని చెప్పడం జరిగింది. 2005-06, 2006-07 సంవత్సరాలలో ఈ వసూలు చేసినటువంటి మొత్తం చాలా లైబ్రరీస్‌కు డైరెక్టరు ఆఫ్ లైబ్రరీస్ వారి దగ్గర నుండి మరల తిరిగి రాలేదు. నేను మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరేది, ఈ లైబ్రరీస్ వ్యవస్థలో, ఎంతో పురాతనమైనటువంటి ఈ వ్యవస్థలో ఈ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వివిధ

స్థానిక సంస్థల ద్వారా వసూలు చేస్తున్న సెస్సు తిరిగి లైబ్రరీస్ యొక్క పరిపుష్టికి గాని, లైబ్రరీస్ యొక్క ఏదైతే main clause వుందో దాన్ని ఇంప్లిమెంట్ చేయలేక పోతున్నామనే మాట వాస్తవమా?

ఉ. 11.00

ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని పట్టణాలలో వసూలు చేస్తున్న సెస్సుకి సంబంధించి చూస్తే అది 8 శాతం వసూలు చేస్తున్నారు. గవర్నమెంటు ఒక హైలెవెల్ కమిటీ వేస్తామన్నారు. ఆ కమిటీ వేసిన మాట వాస్తవమేనా? వేస్తే ఎలా ఫంక్షన్ చేస్తోంది? హైలెవెల్ కమిటీ నిర్ణయాలు ఏమిటి? ముఖ్యంగా, తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి వివిధ మునిసిపాలిటీలలో ఎంత మేరకు మునిసిపాలిటీల నుంచి వసూలు చేశారు? గ్రంథాలయాలకు ఎంత మేరకు బకాయిలు ఉన్నారు?

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, లైబ్రరీలకు సంబంధించి సెస్సును ఇంటి పన్నుతో బాటు వసూలు చేస్తున్నాము. అయితే హైలెవెల్ కమిటీ వేసిన తర్వాత దానిని 6 పైసల నుంచి 8 పైసలకు పెంచితే బాగుంటుందని చేసిన సూచన కూడా వాస్తవమే. అయితే వారు ఒక జిల్లాకు సంబంధించి అడిగేరు. ఆ జిల్లా వివరాలు ప్రస్తుతం లేవు. బకాయిలు దాదాపు రూ.40 కోట్లు దాకా ఇవ్వవలసిన పరిస్థితి ఉంది. ఈ మార్చి నాటికి రూ.20 కోట్లు ఇవ్వడానికి డిపార్టుమెంటు నిర్ణయం తీసుకుంది. మళ్లీ ఇంకో రూ.20 కోట్లు వచ్చే ఫైనాన్సు ఇయర్ లోపు వారికి తప్పకుండా చెల్లించడం జరుగుతుంది. అయితే ఈ డిలే మా వద్ద నుంచే కాకుండా లైబ్రరీ శాఖ డైరెక్టరు నుంచి కూడా కొంత జరుగుతోంది. ఇవన్నీ పరిశీలన చేసి, ఇక నుంచి తప్పకుండా ఈ లైబ్రరీ సెస్సు ఎడ్జస్టు అయ్యేటట్లు, డైరెక్టుగా వారికి పంపించి, మా వద్ద బకాయిలు లేకుండా ప్రయత్నం చేస్తాము.

శ్రీ నల్లమిల్లి శేషారెడ్డి : అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లా 2007 జూన్ నుంచి రిటైర్ అయిన ఎంప్లాయీస్‌కు పెన్షన్ రావడం లేదు. దానికి కారణం ఏమిటంటే, మా వద్ద ఎమౌంటు లేదు, సెస్సు రావడం లేదు అని చెబుతున్నారు. దీని వల్ల రిటైర్ అయిన ఉద్యోగులకు చాలా కష్టంగా ఉంది. ఈ సెస్సు ఎమౌంటు నుంచే వారికి జీతాలు వస్తాయి. దాని వల్లనే వారి కుటుంబాలు జీవిస్తాయి.

డా. కె. నాగేశ్వర్ : మీ ద్వారా మంత్రి గారిని కోరేది, రూ.40 కోట్లు బకాయిలు ఉన్నాయి అంటున్నారు గాని అంతకంటే ఎక్కువే ఉంటుంది. నిన్న నేను విజయవాడ బుక్ ఎగ్జిబిషన్ ఇనాగరేషన్‌కు వెళ్లినపుడు అక్కడ కలెక్టరు గారన్నారు, రూ.6 కోట్ల నుంచి 7 కోట్ల వరకూ ఉంటుందన్నారు. దయచేసి, వెరిఫై చేయించండి. ఒక్క కుతుబుల్లాపూర్ మండలంలోనే రూ.8 లక్షలు డ్యూ ఉన్నట్లు అనధికార లెక్కలు చెబుతున్నాయి. రాష్ట్రంలో కార్పొరేషన్సులో, మునిసిపాలిటీలలో లైబ్రరీ సెస్సు ఎంత డ్యూ ఉంటుంది? కనీసం ఈ హౌస్ సమావేశాలు ముగిసే లోపు నివేదిక ఇవ్వండి. డిజిటల్ లైబ్రరీస్ ఏర్పాటు చేయాల్సిన ఈ రోజుల్లో కనీసం ఈ విధంగా డ్యూస్ ఉండకూడదు. దయచేసి, సమగ్రమైన నివేదిక ఈ కౌన్సిల్‌కు సమర్పించ వలసిందిగా ప్రభుత్వాన్ని ఆదేశించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, మునిసిపాలిటీలలో ఈ లైబ్రరీ సెస్సును వసూలు చేస్తున్నట్లే 3 శాతం క్రీడల కోసం వసూలు చేయాలని జీవో ఉంది. అది ఎంతవరకూ అమలు అవు తోంది, ఎంత వరకూ క్రీడాభివృద్ధికి దానిని ఖర్చు చేస్తున్నారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : జిల్లా లెవెల్లో జాయింట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఇప్పటికే ఉంది. ప్రతి నెలా, లేక ప్రతి సంవత్సరం డిసిబి సభ్యులకు ఇవ్వాలి. దాని మీద మీరు ఇన్‌సిస్ట్ చేస్తే, ఇంత బకా యిలు ఉండే అవకాశం ఉండదు. ఇప్పటికే రూ.40-50 కోట్లు బకాయిలు అంటే, ఈ బడ్జెటులో ప్రొవిజన్ కల్పించి ఇవ్వాలని నేను కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : ఆధ్యక్షా, బకాయిలు ఉన్నాయి. త్వరలోనే చెల్లిస్తామని మనవి చేస్తు న్నాను. పోతే, రిటైర్ అయిన ఉద్యోగులకు పెన్షన్ రావడం లేదని చెప్పారు గౌరవ సభ్యులు. పెన్షన్ విషయం డిపార్టుమెంటు చూసుకుంటుంది. బకాయిలు ఉన్నాయి అంటే, that is not my responsibility. బకాయిలు ఉన్నా, లేకపోయినా, రిటైర్ అయిన వాళ్లకు పెన్షన్ చెల్లించవలసిన బాధ్యత సంబంధిత డిపార్టుమెంటుకు ఉంటుంది. మాకు సంబంధం లేదు. బకాయిలు ఉన్నాయి కాబట్టి వాటిని అతి త్వరలో రెండు వాయిదాలలో చెల్లించడానికి నిర్ణయం తీసుకున్నాము. తప్ప కుండా చెల్లిస్తాము.

**గుంటూరు జిల్లా, రెంటచింతల బాలికల వసతి గృహ శిథిలావస్థ**

ప్రశ్న నెం. 13 (762)

శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు, డా. రాయపాటి శ్రీనివాస్.

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలి యజేస్తారా;

అ). గుంటూరు జిల్లా రెంటచింతల గ్రామం వద్ద బాలికల సాంఘిక సంక్షేమ హాస్టల్ భవనం శిథిలా వస్థలో వుండి విద్యార్థినిల భద్రతకు ముంపు పొంచి వున్నదన్న విషయం వాస్తవమేనా;

ఆ). సదరు హాస్టల్ కోసం ఒక కొత్త భవనాన్ని నిర్మించేందుకు ప్రతిపాదన ఏదైన వున్నదా;

ఇ). హాస్టల్‌లోని విద్యార్థినిలకు భద్రత కల్పించడానికి తీసుకున్న చర్య లేమిటి?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ పిల్లి సుభాష్ చంద్ర బోస్)

అ). అవునండి.

ఆ). అవునండి. రెంటచింతల వద్ద ఒక కొత్త బాలికల హాస్టల్ భవనాన్ని మంజూరు చేయడమ యింది. ఈ భవన నిర్మాణం

బేసిమెంటు లెవల్‌లో ఉంది.

ఇ). బోర్డర్లను తాత్కాలికంగా లుథరన్ హైస్కూల్ భవన సముదాయంలోని సురక్షితమైన గదు లకు తరలించడమయింది.

పిల్లల భద్రతకు తగు జాగ్రత్త తీసుకోవడమయింది.

శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు : అధ్యక్షా, గుంటూరు జిల్లాలో రెంటచింతలలో ఉన్న బాలికల సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఉన్న దుస్థితి సాంఘిక సంక్షేమ హాస్టళ్ల పరిస్థితికి ఒక్క ఉదాహరణ మాత్రమే. ఆ హాస్టల్లో 135 మంది బాలికలు ఉన్నారు. కాని గత కొన్ని సంవత్సరాలుగా అక్కడ బిల్డింగు గాని, వాచ్‌మన్ గాని లేరు. 6 నెలల క్రితం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు గుంటూరు కలెక్టరేట్‌లో రెవ్యూ మీటింగు పెట్టినపుడు కొత్త భవనం శాంక్షను అయిందని అన్నారు. ఇప్పుడు బేస్‌మెంటు లెవెల్‌కు వచ్చిందని అంటున్నారు. ఆ భవనం ఎప్పటిలోగా పూర్తి అవుతుంది? తమరి ద్వారా చెప్పాలని కోరుతున్నాను.

రెండవది, లుథరన్ హైస్కూలులో పిల్లలు ఉంచారని అంటున్నారు. వారికి అక్కడ కనీస సౌకర్యాలు లేవు. నేను ప్రత్యక్షంగా చూశాను. వారికి కనీస సౌకర్యాలు కల్పించడానికి, ఆ భవనం పూర్తి అయ్యేవరకూ ఎటువంటి చర్యలు తీసుకుంటారు?

శ్రీ రాయపాటి సాంబశివరావు : అధ్యక్షా, ప్రస్తుతం ఎకామిడేట్ అయిన చోట హాస్టల్ పిల్లలు కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్న మాట వాస్తవం. టాయిలెట్ ఫెసిలిటీస్ లేవు. అందువల్ల వీలైనంత త్వరలో కొత్త హాస్టల్ భవన నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ, కనీసం వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం అయ్యే నాటికైనా ఆ భవనాన్ని పూర్తి చేయాలని కోరుతున్నాను. జిల్లాలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ బిల్డింగ్సుకు సంబంధించిన రిపేర్సుకు రూ. 1కోటి 86 లక్షల రిక్వయిర్‌మెంటు ఉందని డిపార్టుమెంటు వారు పంపించారు. గవర్నమెంటు వారు రూ. 70 లక్షలు రిలీజ్ చేశారు. మిగతా మొత్తం కూడా రిలీజు చేస్తే ఇబ్బందులు తొలగిపోతాయి.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : భవన నిర్మాణం బేస్‌మెంటు వరకూ పూర్తి అయింది. మరో 2, 3 నెలల్లో పూర్తి చేసి, హేండోవర్ చేయడం జరుగుతుంది. రాష్ట్రంలో ఉన్న అన్ని సోషల్ వెల్ఫేర్, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాలన్నీ వచ్చే ఎకడమిక్ ఇయర్ స్టార్ట్ అయ్యే లోపు రెనోవేషన్‌పూర్తి చేయాలని, 1:10 నిష్పత్తిలో టాయిలెట్స్ ప్రొవైడ్ చేయాలని, ఎలక్ట్రిఫికేషన్, 24 గంటల డ్రింకింగ్ వాటర్ మొత్తం అంతా పెయింటింగ్‌తో సహా పూర్తి చెసి, అలాగే టాయిలెట్సుకి టెయిల్సు కూడా వేయించాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు.

ఉ. 11.10

అందరు ప్రజా ప్రతినిధులను కోరేదేమంటే, మార్చ్ ఒకటి, రెండవ తేదీల్లో, వారి వారి నియోజకవర్గాలకు వెళ్లి, హాస్టళ్ల పనితీరు గమనించి, వారికి కావాల్సిన ఫెసిలిటీలను ప్రతిపాదిస్తే, అవి పూర్తి చేయడానికి, సత్వర చర్యలు తీసుకోడానికి ప్రయత్నం చేస్తాను. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నుండి, అన్ని సంక్షేమ హాస్టళ్లు పూర్తి స్థాయిలో రెనొవేట్ చేస్తామని తెలియజేస్తున్నాను.

**వ్యవసాయ కూలీలలకు ఆమ్ ఆద్మీ భీమా యోజన**

ప్రశ్న నెం. 14 (1248) సర్వశ్రీ రుద్రరాజు పద్మరాజు, పొంగులేటి సుధాకరరెడ్డి, కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్

గౌ. గ్రామీణాభివృద్ధి, ఎస్.హెచ్‌జిలు, ఎపి.ఎన్ఆర్ఇజిఎస్‌ల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా.

అ) రాష్ట్రంలో ఆమ్ ఆద్మీ బీమా యోజన పథకంక్రింద వ్యవసాయ కూలీలకు భీమా పథకాన్ని సమకూర్చాలని ప్రభుత్వంయోచిస్తున్న విషయం వాస్తవమేనా:
ఆ) అయితే, ఎంత మందివ్యవసాయ కూలీలను గుర్తించడం జరిగింది.
ఇ) అందుకు సంబంధించిన విధి విధానాలేమిటి ?

<u>గ్రామీణాభివృద్ధి, ఎస్.హెచ్‌జిలు, ఎపి. ఎన్ఆర్ఇజిఎస్‌ల శాఖ మంత్రి (డా. జి. చిన్నారెడ్డి)</u>

అ) అవునండీ.
ఆ) 38.00 లక్షలు.
ఇ) ఏడాదికి సభ్యునికి రూ.200/-ల ప్రీమియం వంతున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల 50 : 50 ప్రాతిపదికపై ఈ పథకాన్ని భారతీయ జీవిత బీమ సంస్థ ద్వారా అమలు పరచడం జరుగుతుంది.

★★★

శ్రీ రుద్రరాజు పద్మరాజు: గౌరవ మంత్రిగారు చాలా పాజిటివ్‌గా రెస్పాండ్ కావడం సంతోషం. రాష్ట్రంలో రైతాంగం ఆరు గాలాలు కష్టించి, పనిచేసి, పంటలు పండించే రైతు కూలీల సమస్యలపై బాసటగా ఉండే విధంగా, రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న ఈ చర్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమాన్ని మీరు ఎప్పటి లోపు ఇనీషియేట్ చేస్తారో తెలియజేయాలని కోరుతున్నాను.

డా. జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, ఏప్రియల్ ఒకటి, 2008 నుండి ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేయడం జరిగింది. దీనికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరుగుతోంది.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, రాష్ట్రంలో అసంఘటితముగా ఉన్న వ్యవసాయ కూలీలకు సంబంధించి ఇప్పటి వరకు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టకపోయినా, మన రాష్ట్రంలో డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తరువాత, అసంఘటితముగా ఉన్న వ్యవసాయ కూలీల సంక్షేమం కోసం, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ముదావహం. వ్యవసాయ కూలీల యొక్క పిల్లలు ఎవరైతే 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వరకు చదువుతున్నారో వారికి గాను నెలకు వంద రూపాయల చొప్పున స్కాలర్‌షిప్ ఇచ్చే కార్యక్రమం చేయ బోతున్నట్లు పత్రికల్లో వచ్చింది. అది ఎంత వరకు వాస్తవమో చెప్పాలి.

డా. జి. చిన్నారెడ్డి : గౌరవ సభ్యులు పద్మరాజు గారు, దుర్గేష్ గారు చెప్పినట్లు, ఈ పథకం మన రాష్ట్రంలో భూమి లేని వ్యవసాయ కూలీలకు వర్తింపబడుతుంది. 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సుకల యజమాని, కుటుంబ పోషకుడు మాత్రమే దీనికి అర్హుడు. దీనికి గాను

చెల్లించాల్సిన ప్రీమియం రు.200లు. పై ప్రీమియంలో 50% భారత ప్రభుత్వం భరిస్తుంది. మిగిలిన వంద రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. ఈ భీమా ద్వారా వ్యక్తి చనిపోతే, అది సాధారణ మరణమైతే రూ.30000 ఇస్తారు. ప్రమాద వశాత్తు మరణిస్తే రూ.75000/-లు, ప్రమాదంలో పూర్తి అంగవైకల్యం అంటే రెండు కళ్లు, రెండు కాళ్లు, రెండు చేతులు పోతే వారికి రూ.75000/-లు ఇవ్వడం జరుగుతుంది. ప్రమాదంలో ఒక కన్ను, ఒక కాలు, ఒక చెయ్యి పోతే రూ.30500లు ఇవ్వడం జరుగుతుంది. గౌరవ సభ్యులు చెప్పినట్లు ఈ ఇన్స్యూరెన్స్ చేయించుకొన్న కుటుంబాల వారి ఇంట్లో చదువుతున్న పిల్లలు 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ చదువుతున్న ఇద్దరు పిల్లలకు నెలకు ఒక్కొక్కరికి వంద రూపాయల చొప్పున ఆరు నెలలకు ఒక పర్యాయం ఇవ్వడం జరుగుతుంది. అదే విధంగా 35వేల భీమా లేని వ్యవసాయ కార్మికులను గుర్తించడం జరిగింది. ఈ భీమా పథకం ఏప్రియల్ ఒకటి, 2008 నుండి అమలు చేస్తారు.

## ముస్లిం అల్ప సంఖ్యాక వర్గాలకు కల్యాణమస్తు కార్యక్రమం

ప్రశ్న నెం.15 (873)

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి

గౌ. ఇంధనం, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) కళ్యాణమస్తు మాదిరిగా వెనుకబడిన ముస్లిం మైనారిటీలకు వివాహాలు జరిపేందుకు ఏదేని ప్రతిపాదన వుందా.

ఆ) అయితే, ఇట్టి వివాహాలను ఏ ఏజెన్సీ ద్వారా నిర్వహిస్తారు.

ఇ) సదరు కార్యక్రమాన్ని ఎప్పుడు ప్రారంభిసారు?

**ఇంధనం, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ మహమ్మద్ షబ్బీర్ అలీ)**

అ) అవునండి.

ఆ) ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు.

ఇ) సదరు కార్యక్రమాన్ని వచ్చే ఆర్థిక సంవత్సరం 2008-09 నుండి అమలు పరచడం జరుగుతుంది.

★★★

శ్రీ పి. సుబ్బారెడ్డి : టి.టి.డి కళ్యాణమస్తు కార్యక్రమం చేస్తోంది. పెళ్లి ఖర్చు భరించలే భవిష్యత్తులో వారి జీవితం సుఖప్రదంగా ఉండడానికి ప్రభుత్వం ఇంకేమైనా రాయతీలు ప్రకటించే అవకాశం ఉందా. పెళ్లి ఖర్చు భరించలేని వారి కోసం పెళ్లిళ్లు చేస్తున్నాము. పెళ్లి అయిన తరువాత సుఖపరమైన జీవితం గడపడానికి గాను ప్రభుత్వం ఎమి చర్యలు తీసుకొంటోంది. సంతానం కలిగిన తరువాత వారి పిల్లలకు కూడా .......

(మైక్ కట్ చేయబడింది.) (సభలో నవ్వులు)

శ్రీ పి. సుబ్బారెడ్డి : నవ్వులాటగా ప్రశ్నను తీసుకోవద్దని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : మీరు ఉర్దూలో చెప్పమన్నారు. ప్రభుత్వం 15 జిల్లాల్లో సెకండ్ ల్యాంగ్వేజీగా ఉర్దూను గుర్తించింది. కాబట్టి ఉర్దూని ఎంకరేజ్ చేయాలా వద్దా.

: مجھے اردو میں بولنے کے لئے کہا جارہا ہے، اس لئے میں اردو میں بولوں گا۔ مہربانی کرکے آپ لوگ اردو کو encourage کیجئے۔
interpretation بھی ہورہا ہے۔ ہمارے معزز گورنر صاحب نے اسمبلی اور کونسل کے Combined Session میں کہا

This scheme will be implemented on the lines of Kalyana Mastu Progran
presently being implemented for the Mass Marriages of the poor sections a
Hindus. Similarly, it is going to be implemented for Muslims and Christians also

next finan مطلب یہ ہے کہ حکومت یہ چاہتی ہے کہ مسلمانوں اور عیسائیوں میں Below Poverty Line کے جو غریب
ز کی وجہ سے آج ان کی شادیاں نہیں ہو پارہی ہیں، ایسے خاندانوں کی حکومت وقف بورڈ کے ذریعہ مدد کرے گی۔ ان کی شادیوں میں بھی
م کی طرح کچھ سونا اور کپڑا دیا جائے گا، اور حکومت مہمانوں کے کھانے کے اخراجات برداشت کرے گی۔ اس کے لئے اسی financial
30 مارچ کو بجٹ پیش ہوگا، اس کے لئے کچھ modalities اور rules بنانے پڑیں گے۔ ہم پوری کوشش کریں گے کہ اپریل یا
رام کو implement کریں، کیونکہ حکومت نے اس کا فیصلہ کرلیا ہے اور گورنر صاحب نے بھی اپنی بجٹ تقریر میں اس کو بیان کیا ہے۔
Below Poverty Line کے غریب لوگ بہت زیادہ ہیں، اس لئے سرکار بہت جلد اس اسکیم پر عمل آوری کرتے ہوئے غریب
ں میں فراہم کرے گی۔

یدر رضوی: میں سب سے پہلے تو حکومت کے اس پروگرام کا خیر مقدم کرتا ہوں کیونکہ یہ ایک اچھا پروگرام ہے۔ میرے خیال میں اس کا اسی
ے۔ راجستھان میں بھی اسی طرح کا ایک پروگرام چل رہا ہے، جہاں پر ہماری Minorities Welfare Committee گئی
ے اپنے سفارشات بھی حکومت کو دئے تھے۔ تو حکومت ایک اچھے پروگرام کا آغاز کررہی ہے، اس کا میں تہہ دل سے استقبال کرتا ہوں۔
ں ہمارے معزز منسٹر برائے اقلیتی بہبود جناب محمد علی شبیر صاحب سے پوچھنا چاہتا ہوں کہ کیا یہ اسکیم 2008-09 میں شروع کی جائے گی
نے کہا، کیونکہ یہ حکومت کا آخری سال ہے اور انتخابات قریب ہیں۔ یہ اسکیم کب شروع کی جائے گی؟ کیا اس کے لئے کوئی specific
tin ہے؟ کیا اس کے لئے کوئی تاریخ، دن اور مہینہ مقرر کیا گیا ہے؟ اس سلسلہ میں میں ایک suggestion دینا چاہتا ہوں کہ یہ جو
یوں کی شادی کی اسکیم ہے، اس میں آپ اجتماعی شادیوں کا نظام نہ رکھیں۔ ہوتا یہ ہے کہ کئی غریب لوگ اپنی عزت کی خاطر اس میں شامل
ے۔ اگر آپ زیادہ سے زیادہ لوگوں کو اس اسکیم کا فائدہ پہنچانا چاہتے ہیں تو آپ اس طرح کام کریں کہ اس کے لئے کوئی criteria مقرر
و منظور کریں۔ تو اس سلسلہ میں میرا اہم سوال یہی ہے کہ آپ اس اسکیم کو کب شروع کریں گے، اس میں کیا criteria مقرر کیا جائے
لئے apply کرنے کا procedure کیا ہوگا؟

ఉ. 11.20

శ్రీ పి. నాగేశ్వర రావు : అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్.

MR. CHAIRMAN: How can there be a Point of Order during the Question Hour? Kindly resume your seat.

Q. No. 16 (748) Postponed
Q. No. 17 (980) Postponed

**కేబుల్ టి.వి.ఆపరేటర్లచే వినోదపు పన్ను చెల్లింపు**

ప్రశ్న. నెం . 18 (678)

శ్రీ కె.ఆర్. అమోస్ :

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) కేడబుల్ టివి ఆపరేటర్లు పంచాయతీలకు, మునిసిపాలిటీలకు, మునిసిపలు కార్పొరేషన్లకు వినోదపు పన్నును
చెల్లిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) 2007 సంవత్సరంలో వసూలైన పన్ను మొత్తం ఎంత?

ఇ) స్పష్టమైన ఆదేశాలు లేనందున ఆ పన్నును సక్రమంగా వసూలు చేయడం లేదనే విషయం కూడా వాస్తవమేనా?

ఈ) అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి?

మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ కోనేరు రంగారావు ):

అ) లేదండీ. 08-11-2006 తేదీ గల రెవెన్యూ (సిటి-4) శాఖ జీఓ ఎంఎస్ నెం . 1644 జీఓ ప్రకారం వినోదపు
పన్నును వసూలు చేసే అధికారాన్ని వాణిజ్య పన్నుల శాఖకు ఇవ్వడమయింది. అందుచేత, కేబుల్ టివి ఆపరేటర్ల
నుండి మునిసిపాలిటీలు/ మునిసిపలు కార్పొరేషన్లు వినోదపు పన్నును వసూలు చేయడం లేదు.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె.ఆర్. అమోస్ : అధ్యక్షా,గవర్నమెంటు జీవో ఇష్యూ చేసి మునిసిపాలిటీస్, మునిసిపల్ కార్పొరేషన్స్, గ్రామపంచాయితీలకు టాక్స్ చేయమన్నప్పుడు ఈ టాక్స్ గురించి కేబుల్ ఆపరేటర్సు లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇష్టం వచ్చిన రేట్సులో ఆ విధంగా వారు వసూలు చేస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో , మునిసిపాలిటీలలో డిఫెరెంట్ రేట్సుతో ఆపరేటర్సు వసూలు చేస్తున్నారు. రాష్ట్రంలో అసలు ఎంతమంది కేబుల్ ఆపరేటర్సు ఉన్నారు? పంచాయితీలలో కూడా ఈ కేబుల్స్‌ను ఆపరేట్ చేయడం జరుగుతోంది. వారు ఏ విధంగా వసూలు చేస్తున్నారో తెలియదు. తమరు ఏమైనా రేట్ ఫిక్స్ చేశారా? దానిని రెగ్యులేట్ చేసి వసూలు చేయడానికి ఏదైనా ఒక మెకానిజం ఉంటే బాగుంటుంది. ఆ విధమైన మెకానిజం ఉందా? ఇది తెలుసుకోకుండా ఇప్పటికే విజిలెన్సు డిపార్ట్‌మెంట్ ఎంక్వయిరీ చేస్తే 2006 జూన్ వరకూ ఇంకా రూ. 21 కోట్లు వసూలు చేయకుండా పెండింగులో ఉందని చెప్పారు. టాక్స్ మాత్రం చాలా తక్కువ వసూలు చేస్తున్నారు. ఆపరేటర్సు రూ. 150, రూ. 200 చొప్పున వసూలు చేస్తున్నారు. కాని వాళ్లు కార్పొరేషన్ లెవెల్‌లో రూ. 4 , గ్రేడ్ వన్ మునిసిపాలిటీలో రూ. 3 చొప్పున కడుతున్నారు. కాబట్టి టాక్సు చాలా తక్కువ అవుతోంది. మరి ఎంతమంది ఆపరేటర్సు ఉన్నారో తెలియదు. ఎంతమంది ఫంక్షన్ చేస్తున్నారో తెలియదు. దీనికి ఒక రెగ్యులేటరీ మెకానిజం ఉండాలి కాబట్టి, ఈ విషయంలో సమగ్రంగా చర్చించినట్లైతే బాగుంటుంది. ఆ అవకాశం ఇవ్వవలసిందిగా తమరిని కోరుతున్నాను.

SRI B KAMALAKER RAO : Sir, cable issue has become a more contentious one. They are forming as syndicates. Some times, even murders are taking place and we are aware of the association president being murdered some time back. Therefore, this issue needs lot of attention from the Government. Through you, I would like to request the Government to evolve a regulatory mechanism on this. This issue needs detailed examination by the Minister.

SRI B. CHANGAL RAYUDU : Sir, I do not know whether the subject falls under Municipal Administration or Commercial Taxes Department. But, పేదవాడికి ఉన్నటువంటి ఒకే ఒక ఎంటర్‌టైన్ మెంట్ సోర్సు ఈ టి.వి. అమీర్ పేటలో రూ. 150 తీసుకుంటాడు. గరీబ్ పేటలో రూ. 300 తీసుకుంటాడు. మీరు కూడా మెహదీ పట్నంలో రూ. 300 కడుతున్నారని నేను అనుకుంటాను. ఈ రోజు గుడిసెలలో ఉండే వారు ఖూడా రూ. 300 కడుతున్నారు. మళ్లీ సర్వీసు చార్జి రూ. 50 . కాబట్టి దీనిపై ఏదైనా చర్యలు తీసుకోవాలి అధ్యక్షా. ఇప్పుడు ఆపరేటర్సు అంతా సిండికేట్ అయ్యారు. బ్రాంది షాపుల వారు సిండికేటయ్యారని తెలుస్తున్నది. ఇప్పుడు ఈ కేబులు వారంతా కూడా సిండికేటయిపోయి బాగా దోచేస్తున్నారు అధ్యక్షా! ఈ విషయమై మర్డర్సు కూడా చేస్తున్నారు. కాబట్టి దీని గురించి రూ. 5 కన్నా ఎక్కువ లేకుండా ఉండేలా ఒక సమగ్రమైన చట్టం తీసుకు వచ్చి చేస్తే బాగుంటుంది అధ్యక్షా. మీరు ఈ విషయమై జాగ్రత్తగా ఎవరికి ఆదేశాలు ఇస్తారో ఇచ్చి, ఈ ఫ్యాక్షన్ తగ్గించడానికి ప్రయత్నించాలని కోరుతున్నాను. ఇందులో పోలీసు డిపార్టుమెంటు కూడా ఇన్వాల్వ్ అయితే బాగుంటుంది. హోం మినిష్టరు గారు ఇక్కడే ఉన్నారు. ఇక్కడ చిన్న చిన్న పంచాయితీలలో కూడా ఈ రోజు కేబుల్ విస్తరించబడింది. మునిసిపల్ కార్పొరేషన్సులో చూడండి చిన్న చిన్న గుడిసెలలో ఉండే వారు కూడా రూ. 300 కట్టవలసి వస్తోంది. ఇంకా రూ. 50 సర్వీసు చార్జీలను ఇకూడా వసూలు చేస్తున్నారు.

ఇదెలా ఉందంటే స్టార్ హోటల్సులో మాదిరిగా కూర ఇంత, చపాతీ ఇంత, కర్డ్ ఇంత అని వివిధ రకాల రెయిజ్ చేసి పీడిస్తున్నారు. దీని మీద సమగ్రమైన విధంగా కంట్రోలు చేయాలని , చట్టం తేవాలని నేను కోరుతున్నాను

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, మాకు కూడా అవకాశం ఇవ్వాలండీ. మంత్రి గారు ఈ విషయానికి సంబంధం లేదని చెప్పిన తర్వాత ఇక్కడ చర్చ చేసి లాభం ఏమిటి? సంబంధించిన మంత్రి గారిని పిలిచి దీనిని గురించి చర్చ చేస్తే బాగుంటుంది కదండీ.

డా కె. నాగేశ్వర్ : అధ్యక్షా, పట్టణ ప్రాంతాలలో ఉన్నటువంటి కేబుల్ ఆపరేటర్సు వినియోగదారుల మీద బాణాలు వేస్తున్నారు. ప్రభుత్వం ఏమో గ్రామీణ ప్రాంత కేబుల్ ఆపరేటర్సు మీద బాణం వేస్తున్నది. ఇక్కడ విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి వారున్నారు. అక్కడ పోల్ టాక్స్ కట్టాలి. ప్రతి స్థంభానికి వైరు కట్టుకుంటే దానికి టాక్సు కట్టాలి. పట్టణాలలో ఒక స్తంభానికి వంద కనెక్షన్సు ఉంటే, గ్రామాలలో పది స్తంభాలకు ఒక కనెక్షన్సు ఉంటుంది. అందువల్ల విద్యుత్ శాఖా మంత్రి వారు గతంలో ఒక హామీ ఇచ్చారు పోల్ టాక్సు తగ్గిస్తామని. దయచేసి పోల్ టాక్సును ఎత్తివేయాలని కోరుతున్నాను. అలాగే ఈ రోజు గ్రామీణ ప్రాంతాలలో ఈ కేబుల్ ఆపరేటర్సు రూ. 2 లేక 3 వేల కన్నా ఎక్కువ లేని ఆదాయంతో బ్రతుకుతున్నారు. వారి పైన కమర్షియల్ టాక్స్ విద్యుత్ శాఖ వేస్తున్నది. ఈ విధంగా కమర్షియల్ టాక్స్ వేయకూడదు. ప్రజలకు ఎంటర్‌టైన్‌మెంట్ ఇవ్వడం అన్నది ప్రభుత్వం బాధ్యత. అది పనికి మాలినది అయితే దానిపై మరొక చర్చ జరుపుదాం . ఈ రోజు టి.వి. అన్నది నిత్యావసరం . కాబట్టి ఈ రోజు కమర్షియల్ టాక్స్ అన్నది ఈ కేబుల్ ఆపరేటర్సుపై తీసి వేయాలనని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి. వెంకట రమణా రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు సభ్యులందరూ కేబుల్ ఆపరేటర్సు గురించి చెబుతున్నారు. ఇప్పుడు లేటెస్టుగా ఇంకో సిస్టం వచ్చింది అధ్యక్షా, టాటా అనీ మరోటనీ కొత్త కొత్తగా సాటిలైట్ లింక్‌తో వచ్చాయి. దీని మూలంగా ప్రభుత్వానికి కూడా ప్రజలలోనుంచి వచ్చే రెవిన్యూ ఉంటుంది. దీనిని లెక్క పెట్టడానికి పోల్సు, వైర్సు అన్న పద్ధతి ఉన్నది కాని, దీని వల్ల ప్రజల నుంచి డబ్బులు వస్తున్నాయి, రెవిన్యూ ఏమో గవర్నమెంటుకు రావడం లేదు. కాబట్టి దీని మీద కూడా కన్సర్న్డ్ చర్చ చేస్తే బాగుంటుంది.

ఉ.11.30

శ్రీ డి.రాజేశ్వరరావుః అధ్యక్షా, కేబుల్ ఆపరేటర్స్ ఒక్కొక్క దాని మీద 100 నుండి రు.200 వసూలు చేస్తున్నారు. అదేమాదిరిగా సినిమా థియేటర్స్ యాజమాన్యం కూడా క్రొత్త ఫిల్మ్ ఎప్పుడైతే వస్తదో, విడుదలైనప్పుడు ప్రేక్షకుల నుండి రు. 100 నుండి రు.200 వసూలు చేస్తున్నారు. అందువలన పేదవాళ్లు, కూలి చేసుకునేవాళ్లు టికట్స్ కొనలేని పరిస్థితి వుంది. గనుక థియేటర్స్‌యాజమాన్యం పై తగిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, గౌరవ సభ్యుల యొక్క అభిప్రాయాలను, ఆందోళనను, ఆవేదనను కూడా నేను గ్రహించాను. అందులో నేను కూడా ఒకణ్ణే, ఇవాళ్ల కాకపోతే, రేపైనా మేము

అనుభవించాల్సిందే కదా. అయితే, ఒక సబ్‌మిషన్ ఏమిటంటే this is related to Commercial Taxes Department డిపార్ట్‌మెంట్ నుంచి వచ్చింది, మాకు పోస్ట్ చేశారు గనుక సమాధానం ఇస్తున్నాను. కమర్షియల్ టాక్సెస్ డిపార్ట్‌మెంట్ వాళ్లు, ఈ పన్నులను, ఈ సెస్‌ను వసూలు చేసి, వసూలు చేసిన దానిలో 90 శాతం మాకు చెల్లిస్తున్నారు. అసలు వసూలు చేసేది, కనెక్షన్‌కి రెండు రూపాయలు చొప్పున మాత్రమే వసూలు చేయాలి. కమర్షియల్ టాక్సెస్ డిపార్ట్‌మెంట్ వారికి సంబంధించి ఒక ఉదాహరణ చెపుతాను అధ్యక్షా. 2007వ సంవత్సరానికి విజయనగరంలో రు.2,66,400/- వసూలు చేసి, అందులో, మున్సిపాలిటీకి 2,39,760/- జమచేయడం జరిగింది. అసలు collecting agency is only Commercial Taxes Department, మేము కాదు. అందుచేత ఈ విషయాలను, ఆందోళనను దృష్టిలోపెట్టుకొని, మేము వివరంగా commercial taxes department వాళ్ల, మేము కూర్చొని. ఏ పద్ధతి ప్రకారం వసూలు చేస్తున్నరనే వివరాలను తీసుకున్న తరువాత, తమరు చెప్పినట్లుగా తమరు ఆదేశిస్తే, మా చాంబర్‌లో ముఖ్యమైన వాళ్లు, దీని మీద ఆసక్తి ఉన్నవాళ్లను పిలిచి మాట్లాడి వారి సలహాలు కూడా తీసుకొని. భవిష్యత్తులో తగిన నిర్ణయాలు చేస్తామని, తమద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః మేము అడిగిన ప్రశ్నకు సమాధానం రావడంలేదు.

(అంతరాయం)

MR. CHAIRMAN: The Minister has given a detailed answer. What more do you want?

(అంతరాయం)

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, క్వశ్చన్ ఒకసారి చదివతే, పంచాయతీలు, పురపాలక సంఘాలు, నగర పాలక సంస్థలు, కేబుల్ టి.వి ఆపరేటర్స్ వినోదపు పన్ను చెల్లిస్తున్న విషయం వస్తవమేనా, అంటే, దీంట్లో పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థలు కలిసి ఉన్నాయికాబట్టి, రంగారావుగారికి ఆ ప్రశ్న వెళ్లింది. మిత్రులందరూ, చెప్పినట్లు, ఒక పురపాలక సంఘాంతో మాత్రమే ముడిపడిలేదు. పురపాలక సంఘాలకు రావలసిన టాక్స్‌ని కలెక్షన్‌చేసే దానికి వాళ్లకు ఉన్న మెకానిజం చాలదని, Commercial Taxes Department కి అప్పగించారు. Commercial Taxes Department కూడా ఇన్‌వాల్వ్ అయ్యింది.

అలాగే, అసలు ఈ కేబుల్ ఆపరేటర్స్‌కి పర్మిషన్ ఇవ్వాలంటే నాకు తెలిసినంతవరకు పోలీసు పర్మిషన్ ఉండాలి, హోమ్ డిపార్టుమెంట్ రావాలి. ఇంకొకటి ఏమిటంటే, ప్రొఫెసర్ నాగేశ్వర్ గారు చెప్పినట్లుగా ఒక్కొక్క ఎలక్ట్రిక్ పోల్‌కి, వైర్‌ను కట్టుకుంటూ వెళ్లితే దానికి పల్లెలలో ఒక్కోపోల్‌కి రెండు రూపాయలు చార్జ్ చేస్తున్నారనే విషయం వారు చెప్పారు. కనుక పవర్ మినిస్టర్ ఉండాలి. Sir, What I say is.. నలుగురు మంత్రులు, ఆసక్తి కలిగినవాళ్లు చాలామంది ఉన్నారు కాబట్టి. ఈ నలుగురు మంత్రులు కలిసి, వీలైనంత త్వరలో ఒక సమావేశం పెట్టి, అధికారులను కూడా కూర్చోపెట్టి. దీనికి ఇప్పుడున్నటువంటి సిస్టమ్ సవ్యంగా వుందా లేదా, ఉంటే ఏమిటీ, లేకపోతే దీనిని ఎట్లా పక్కాగా చేసుకుందామనేది తప్పకుండా ఆలోచిస్తారని మనవిచేస్తున్నాను.

**PAYMENT OF DUES BY TRANSCO TO GENCO**

Q.No. 20 (653)
Sri B.Changal Rayudu, MLC.,

WILL THE MINISTER FOR ENERGY BE PLEASED TO STATE:

a) The quantum of amount due by the TRANSCO to the GENCO for the last two years: and
b) The cost per unit being collected by the GENCO and the cost per unit at which the energy is being supplied to the consumers by the TRANSCO?

MINISTER FOR ENERGY (SRI MOHD. ALI SHABBIR):

a) The dues payable to APGENCO by AP TRANSCO / APDISCOMs for the financial year 2005-06 and 2006-07 are as follows:

| STATEMENT SHOWING LIABILITY OF AP GENCO | |
|---|---|
| | Rupees in Crores |
| 2005-06 | 1067.58 * |
| 2006-07 | 511.16 * |

* Excluding accrued liability but not due

b) i) The average cost being collected by AP GENCO from APDISCOMS is Rs.1.54 per kwh for the financial year 2007-08.
ii) Details of Retail tariff for the financial year 2007-08 for the different categories are placed on the table of the House.

శ్రీ బి.చంగల్ రాయుడుః అధ్యక్షా, రాజశేఖర్ రెడ్డిగారి నేతృత్వంలోని ప్రభుత్వం, అధికారాన్ని చేపట్టడంతోనే రూ.1,259 కోట్లు రైతు బకాయిలను రద్దుచేసిన విషయం వాస్తవం. అంటే, పాత గవర్నమెంట్‌లో ఉన్న అప్పులను, ఈ ప్రభుత్వం, రైతులకు ఉన్న ఇబ్బందులను గుర్తించి రద్దుచేసిన విషయం వాస్తవం. ఆ అప్పులు రు.1,259 కోట్లను, ఇప్పుడు సంవత్సరానికి ఇంత చొప్పున, ఆ అప్పు తీర్చుకుంటూ వస్తున్నారు. ఈ అప్పులు తీర్చేదానికి, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, వర్షాలు బాగా పడుతున్న విషయం వాస్తవం. అందుకనే వచ్చిన ఈ అప్పును పేరుపెట్టుకోకుండా, పాతవాళ్లు చేసిన అప్పు అని అనకుండా, పూర్తిగా మనం కట్టేయగలిగితే, జన్కోవాళ్లు ఆనంతపడతారు అనేది ఒక సూచన.

ఇంకొకటి మంత్రిగారిని తమ ద్వారా అడగదలచుకున్నాను. ఎ.పి ట్రాన్సికొ అని, ఎ.పి జన్కో అని రెండు ఉండడం వల్ల, అక్కడ అప్పు చూపించడం, ఇక్కడ అప్పు కట్టాలనడం లేకుండా. మళ్లీ

ఇంతకుముందు ఉన్న పాత పద్ధతి, విద్యుత్ సౌదా ద్వారానే. అది ఒకే రింగ్ క్రిందకు తీసుకువచ్చే ఆలోచన ఏమైనా ఉన్నదా? రెండవది, ఈ హెచ్.ఓ.ఎం ఓర్, ఒరిస్సా నుండి వస్తున్న ఓర్‌లో క్వాలిటీ బాగా వుంది కాబట్టి. అక్కడ ఈ రైల్వే ట్రాన్సిపోర్టు ద్వారా జరుగుతున్న దాని మీద ఎలాంటి డేమరేజస్ లేకుండా జరుగుతున్నది. ఈ సింగరేణి కాలరీస్ ద్వారా వస్తున్న బొగ్గులో 5 శాతం వేస్ట్ వచ్చినందువల్ల, అక్కడ రైల్వే డెమరేజస్ బాగా పెరుగుతున్నాయి. వీటి అన్నింటిని కొంచెం తీసుకోగలిగితే, కన్సిడర్ చేయగలిగితే, తప్పనిసరిగా జన్కోకు ఎక్కువ ఆదాయాలు వచ్చేదానికి అవకాశం ఉంటాది.

MR. CHAIRMAN : What is your supplementary ?

శ్రీ బి.చంగల్ రాయుడుః సప్లిమెంటరీలోనే చెపుతున్నాను అధ్యక్షా, మీరు అంటారని కూడా నాకు తెలుసు అది. ఇక్కడ చూడండి ఒకరు ప్రొడ్యూసర్, ఇంకొకరు కన్సూమర్ మధ్యలో మిడిల్‌మ్యాన్, ప్రొడ్యూసర్ ఏమో తక్కువ రేటుకు అమ్ముతున్నాడు, కన్సూమరేమో ఎక్కువ రేటుకు కొంటున్నాడు. రైతులందరికి ఉచితంగా ఇవ్వబడుతుంది. రైతుల తరపున ప్రభుత్వం కడుతుంది. మధ్య ఉన్న ట్రాన్సికోకు ఎక్కువ వివిధ కేటగిరీస్ క్రింద, ఈ కేటగిరీ, ఆ కేటగిరి ఇవన్నీ చదవాలంటే ఒకటిన్నర గంట సమయం పడుతుంది. ఒక్క రైతుకు చాలా తగ్గించి ఇవ్వడం జరిగింది. రైతులు, కన్సూమర్‌గా ఏమి కట్టకుండా తాను ఉపయోగించుకోగలుగుతున్నాడు, మిగతావాళ్లు కట్టేదేదో కడుతున్నారు. అయినప్పటికి కూడా ఈ ప్రొడ్యూసర్‌కి మనం ఇవ్వాల్సింది, సకాలంలో ఇవ్వడంలేదనేది తమ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసువస్తున్నాను.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ ః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల మీద ఉన్న బకాయిలు రు.1,259 కోట్లు మాఫీచేశారు, అది వాస్తవం. ఆ బకాయిలన్నీ మాఫీ చేయాలని, గతములో ఎలక్షన్ కంటే ముందు కూడా మేము వాగ్దానం చేసినాము. దాని ప్రకారంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రమాణ స్వీకారం చేసిన, కేవలం కొన్ని నిమిషాలకే మొట్టమొదట సంతకం పెట్టింది రైతులకు ఉచిత కరెంట్.

ఉ.11.40

రెండవది రైతుల మీద బకాయిలు, ఈ బకాయిలు అధ్యక్షా మనం అధికారంలోకి రాకముందు వందల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కేవలం కరెంట్ బిల్లులు కట్టక. బోరు బావులు ఎండిపోయినాయి . కానీ కరెంట్ వాళ్లు వచ్చి ఈ బకాయిలు చెల్లించండి లేకుంటే మీమీద కేసులు పెడతామని లక్షల మంది మీద కేసులు పెట్టి సుమారు 36 వేల మంది రైతులను జైలుకు కూడా తరలించినారు. అలాంటి పరిస్థితిని ఆలోచించే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి గారు 1259 కోట్లు బకాయిలు మాఫీ చేస్తే ఆ బకాయిలను వరుసగా నాలుగు సంవత్సరాల నుంచి మేం మొదటి సంవత్సరం రెండు కోట్లు తర్వాత మూడు కోట్లు అలాగ ఇచ్చి వచ్చే సంవత్సరం వరకు next financial year వరకు జీరోగా ఇప్పుడున్న ఒక వెయ్యి 67 కోట్ల రూపాయలు చెల్లిస్తాం . ఇప్పుడు బకాయిలు కేవలం రూ. 471 కోట్లు ఉంది . అది కూడా ఈ ఫైనాన్షియల్ ఇయర్‌లో చెల్లిస్తాం . గత నాలుగు సంవత్సరాల నుంచి every month పేమెంట్

చేస్తున్నాం . మేం జెన్‌కో నుంచి ఎన్ని యూనిట్లు తీసుకుంటున్నామో ఆ యొక్క యూనిట్ల డబ్బులన్నీ చెల్లిస్తాం . ఈ బకాయిలన్నీ గత ప్రభుత్వాల నుంచి ట్రాన్స్‌కో వాళ్లు జెన్‌కోకు ఇవ్వనుంది . అది కూడా చెల్లించినాము . ఇప్పుడు నెల నెలకి డబ్బులు చెల్లిస్తున్నాము . రెండవ క్వశ్చన్ అడిగారు అధ్యక్షా, కన్సూమర్ బిల్లు గురించి. అధ్యక్షా, ఈ నాలుగు సంవత్సరాల నుంచి ఏ క్యాటగిరీలో కూడా ఒక్క నయా పైసా పెంచలేదు . డొమెస్టిక్‌కు గానీ, ఇండస్ట్రీకి గానీ తగ్గించిన ఘనత ఈ ప్రభుత్వానిదే . భారత దేశంలో అందరికంటే చీపర్ కరెంట్‌గా ఇచ్చే ఒక ఘనత ఈ ప్రభుత్వానికి ఉంది. అలాగే డొమెస్టిక్ గానీ కమర్షియల్ గానీ రైతులకు ఏదైతే ఉచిత కరెంట్ ఇస్తున్నామో, ఇవన్నీ ఇచ్చినా ఈ రోజు మీకు తెలుసు బొగ్గు ధర పెరిగింది అధ్యక్షా, బొగ్గు ధరతోపాటు డీజిల్ ధర పెరిగింది, ఆయిల్ రేటు పెరిగింది, ఇవన్నీ పెరిగిన తర్వాత కూడా ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది ఏ ఒక్క సెక్టార్‌లో కూడా ఒక్క నయాపైస కూడా పెంచము, పెరుగకూడదు అని నిర్ణయం తీసుకున్నాం . ఇప్పుడు రబీకి అధ్యక్షా, మనకు అగ్రికల్చర్ డిమాండ్ పెరిగింది . అగ్రికల్చర్ పెరుగడం వల్ల అగ్రికల్చర్ పంపుసెట్లు పెరిగాయి. ఈ రోజు 28 లాక్స్ పంపుసెట్స్‌కి, ఈ రబీకి కావలసినంత కరెంట్ లేకపోతే గౌరవ ముఖ్యమంత్రిగారి అనుమతితో మేము సుమారు 11 వందల మెగావాట్ల కరెంటుకు కావలసిన అడీషినల్ ఫండ్స్ 2,700 కోట్ల రూపాయలు కేవలం గౌరవ ముఖ్యమంత్రిగారు అడీషినల్ కరెంట్ కొని ఇచ్చినందుకు........

అధ్యక్షా, గౌరవ సభ్యులు ఏమన్నారంటే మీరు ఇంకా రేట్లు తగ్గించండి అన్నట్లు మాట్లాడుతుంటే మనకు జెన్‌కో ద్వారా తయారయ్యే విషయంలో ఒక్క రూపాయి 54 పైసలే. కానీ మనం గ్యాస్ ద్వారా నాఫ్తా ద్వారా ఈ రోజు మనం నాఫ్తాతో తీసుకుంటే రూ.8.62 పైసా పర్ యూనిట్ మనం తయారు చేస్తున్నాం . మనం పి.టి.సి ద్వారా ఆరు రూపాయల చొప్పున కొంటున్నాం . అందుగురించి జెన్‌కో కేవలం 51 శాతమే మిగిలినది ఇతర వాళ్లతో కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ గ్రిడ్స్‌ని తీసుకొని మన డిమాండుకు రీచ్ అవుతున్నాం అధ్యక్షా, ఈ విషయాలు గౌరవ సభ్యులు అడిగినారు మేం బకాయిలు ఏం పెట్టకుండా అన్ని నెక్స్ట్ ఫైనాన్షియల్ ఇయర్‌లో చెల్లిస్తాం అధ్యక్షా.

**కదిరి – నల్లమడ త్రాగునీటి పథకం**

ప్రశ్న నెం. 19 (1145)

సర్వశ్రీ పల్లె రఘునాథరెడ్డి, వెంకట శివారెడ్డి ముండ్ల

గౌరవనీయులైన గ్రామీణ నీటి సరఫరా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

అ) కదిరి - నల్లమడ త్రాగునీటి ప్రాజెక్టుపై వెచ్చించిన సొమ్ము ఎంత?

ఆ) సదరు త్రాగునీటి ప్రాజెక్టుకు నీటిని సరఫరా చేయుటకై చిత్రావతి బ్యాలెన్సింగు రిజర్వాయరు నుండి కేయించే నీటి

పరిమాణం (టి.యం .సి లలో) ఎంత?

ఇ) సదరు ప్రాజెక్టు నుండి ఎన్ని గ్రామాలకు ఫ్లోరైడు రహిత త్రాగునీటిని అందించాలని తలపెట్టారా?

గ్రామీణ నీటి సరఫరా మంత్రి (శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు) ః

అ) కదిరి, నల్లమడ ప్రాంతంలో మంజూరైన రెండు త్రాగునీటి ప్రాజెక్టులపై రూ. 224.30 లక్షల మొత్తాన్ని ఖర్చు

చేయడమయింది.

ఆ) చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయరు నుండి కదిరి, నల్లమడలలో మంజూరు చేసిన రెండు ప్రాజెక్టులకు, తదితర

సమీప ప్రదేశాలకు నీటిని సరఫరా చేయడం కోసం అనంతపురం జిల్లా కలెక్టరు ఒక (1) టిఎంసి నీటి

కేటాయింపును ప్రతిపాదించారు.

ఇ) 63 ఫ్లోరైడ్ బాధిత గ్రామాలను ఈ ప్రాంతపు త్రాగునీటి ప్రాజెక్టుల క్రిందకు తీసుకురావాలని

ప్రతిపాదించడమయింది.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : సార్, కదిరి, నల్లమడ ప్రాజెక్టులో పదకొండు సి.పి.డబ్ల్యు స్కీమ్స్ ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలోనే నూరు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఫుల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ట్యాంక్స్ కానీ, ట్యాపులు కానీ, పైపులైను కానీ వేయడం జరిగింది . ఇప్పటి వరకు దాదాపు 300 గ్రామాలకు త్రాగు నీటిని సరఫరా చేయడం లేదు . అక్కడ ఫ్లోరైడ్‌తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు . నేను ప్రభుత్వాని తమరి ద్వారా అడిగేది అధ్యక్షా ఎప్పట్లోగా ఈ యొక్క 300 గ్రామాలకు త్రాగు నీటిని ఇస్తారు?

రెండవది అధ్యక్షా, ఈప్రాజెక్టు 1000 హాబిటేషన్స్‌తో 5 లక్షల మందికి ఉపయోగపడే ప్రాజెక్టుకు సోర్సు వచ్చి ఛిత్రావతీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్. ఈ ప్రాజెక్టులకంతా దినమునకు 2 కోట్ల 70 లక్షల లీటర్ల త్రాగు నీరు కావాలి అంటే ఒక టి.యం .సి తప్పనిసరి . గతంలో కలెక్టర్‌గారు జూలై 20 వతేదీ 2005 సంవత్సరమే ఈ ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాశారు ఒక టి.యం.సి నీరు కావాలని . నేను తమరి ద్వారా సూటిగా, స్పష్టంగా మంత్రిగారిని అడుగుతున్నాను ఈ ఒక్క టి.యం .సి నీరు ఎప్పటిలోగా ప్రభుత్వం ఇస్తుంది?

ఈ ప్రాజెక్టు ఇదివరలో అధ్యక్షా, అసహనంగా చూడవద్దు, మంచి ప్రశ్న అడుగుతున్నాను . నేను ఎవర్ని కూడా విమర్శించను . ఈ ప్రాజెక్టులో హెల్పర్స్ గానీ, వాచ్‌మెన్‌లు గానీ, ఆపరేటర్స్ గానీ తగిన టెక్నికల్ స్టాఫ్ గానీ లేకపోవడం *వలన కాంట్రాక్టర్లకు ఈ కాంట్రాక్ట్ ఇవ్వడం వలన అస్తవ్యస్థంగా నీటి సరఫరా నిలిచి* పోయింది . ఇంత పెద్ద ప్రతిష్టాత్మక ప్రాజెక్టు. మంత్రిగారిని తమరి ద్వారా అడుగుతున్నాను ఏదైనా పెద్ద కంపెనీకి L & T అటువంటి పెద్ద కంపెనీకి ఇచ్చి సక్రమంగా నిర్వహిస్తారా? ఆ స్టాఫ్‌ను ఏమైనా ఫిలప్ చేసే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి ఉందా?

చివరిది అధ్యక్షా, ఈ ఛిత్రావతీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో సీ లెవల్ గేట్స్‌లో అక్రమంగా క్రింద ఉండే సింహాద్రిపురం, పులివెందులకు సంబంధించిన రైతులు వాళ్ల వ్యవసాయ నీటికోసం ఎత్తివేసినందువలన గ్రౌండ్ స్టోరేజ్ వాటర్ ఉండటం లేదు, త్రాగు నీటి సరఫరాకు ఇబ్బంది వస్తుంది. ఆ గ్రౌండ్ వాటర్ అలాగే ఉంచడానికి ఏమైనా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసే ఆలోచన ఉందా, వీటన్నింటికీ స్పష్టంగా తమరి ద్వారా సమాధానం అడుగుతున్నాను అధ్యక్షా.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు:- సార్, ఈ నల్లమడ, కదిరి ఏరియాల్లో వాటర్ ప్రాజెక్టులకు వృధాగా చాలా డబ్బులు పెట్టడం జరిగింది . మరి గౌరవ సభ్యులు చెప్పినట్లుగా 300 గ్రామాలు అన్నారు . అసలు మొత్తం మేం 300 హాబిటేషన్స్ అనంతపురం జిల్లాలో ఇప్పుడు మొత్తం సాంక్షన్ చేసినవి అన్నీ పోను మిగిలేది కేవలం 300 హాబిటేషన్సే సార్ . మిగతా అన్నింటికి కూడా ఈ అనంతపురం జిల్లాలో సాగునీటికి, మిగతా అన్నింటికీ ఏర్పాటు చేయడం జరిగింది . సత్యసాయీ ప్రాజెక్టు క్రింద 941 హాబిటేషన్స్‌కు ఈ రోజు వరకు అనంతపురం జిల్లాలో నీటిని కేటాయించడం జరిగింది . అలాగే ఏ.ఆర్ . డబ్ల్యూ.యస్ గానీ లేకపోతే మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గానీ మొత్తం 524 ఇంతకు ముందు అలాగే 1612 కొత్తగా హాబిటేషన్స్‌ను ఇప్పుడు కేటాయించిన నీటితో తీసుకు రావడం జరిగింది . మొత్తం 3,329 హాబిటేషన్స్ అనంతపురం జిల్లాలో ఉంటే అందులో 3077 హాబిటేషన్స్‌కి ఈ రోజు వరకు కూడా నీటిని అందించడం జరుగుతుంది . ఇంకా కేవలం 252 హాబిటేషన్స్ కవర్ చేస్తే ఈ జిల్లాలో హాబిటేషన్స్ ఇవ్వడం జరుగుతుంది . అలాగే గౌరవ సభ్యులు చెబుతున్నారు మేం అంతకు ముందు ప్రభుత్వంలో చేపించాం అని చెప్పి . అంతకు ముందు ప్రభుత్వం కేవలం ఖర్చు పెట్టింది 9 సంవత్సరాల కాలంలో 81 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొత్తం 742 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాం సార్ . ఆ కేటాయింపులు ఇప్పటికే జరిగాయని చెప్పి కూడా గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను . అలాగే నార్మల్ ప్రోగ్రాం క్రింద ఏదైతే ఉందో 9 సంవత్సరాలు ఆ ప్రభుత్వం ఉండగా కేవలం 29.31 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేపు వచ్చే మార్చినాటి వరకు లెక్క వేసినట్లయితే 34 కోట్ల రూపాయలు ఈ నార్మల్ ప్రోగ్రాంలో ఖర్చు పెట్టడం జరిగింది సార్ . కాబట్టి ఆరోజు ఆ ప్రభుత్వంలో ఖర్చు పెట్టిన దానికి ఈ ప్రభుత్వం ఈ రోజు ఖర్చు పెడుతున్న దానికీ నక్కకీ నాగలోకానికీ ఉన్నంత తేడా వుంది . కాబట్టి ఆ ప్రతిపాదన గౌరవ సభ్యులు తీసుకురాకుంటే బాగుంటుంది . రెండవది చిత్రావతీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ క్రింద ఏదైతే ఉందో అక్కడ ఈ రోజు ఇన్‌ఫ్లేషన్స్ ఉన్నాయి సార్ . దాదాపు 16 మండలాలలో గౌరవ సభ్యులు చెప్పినట్లుగా అక్కడ ఒక్క టి.యం.సి వాటర్ రిక్వైర్‌మెంటు ఉన్నదని చెప్పి ఆ రోజున కలెక్టర్‌గారు కూడా ప్రతిపాదించడం జరిగింది . దాని మీద ఈ రోజు వరకు కూడా మరి ఇరిగేషన్‌లో అక్కడ ఆ ప్రాజెక్టు కంప్లీట్ అవ్వకపోవడం వల్ల దాని మీద వాళ్లు నిర్ణయం ఈ రోజు వరకు చెప్పలేదు . తొందర్లో ఆ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయ్యే దశలో అప్పుడు సబ్‌మెర్జ్ అయ్యే పరిస్థితిలో ఈ ఇంట్రస్ట్ కూడా మీకు తెలుసు . ఆ రోజు యొక్క పరిస్థితిని ప్రభుత్వం కూడా తొందర్లోనే దాన్ని పర్షూ చేసి డిపార్టుమెంటు వారితో మాట్లాడి చర్యలు తిసుకుంటామని చెప్పి నేను మనవి చేస్తున్నాను . అప్పటిదాకా కూడా ఎక్కడైతే ఊట బావులు ఉన్నాయో ఆ ఊట బావుల నుంచి ఈ 16 మండలాలలో ఉన్న ప్రాజెక్టులకన్నింటికీ కూడా నీటిని అందించడం జరుగుతుంది . దాని వల్ల ఎటువంటి ఆటంకం కూడా ఈ ప్రాజెక్టులకు రావడం లేదని కూడా నేను గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను . ఏదో ఒక టెక్నికల్ స్టాఫ్ ఆ ప్రాజెక్టుకు సంబంధించి లేదని చెబుతున్నారో దాని మీద ఆల్‌రెడీ కొంత ప్రయత్నాలు జరుగుతున్నాయి సార్ ఆ యొక్క టెక్నికల్ స్టాఫ్‌ని ఫిలప్ చేయించడానికి.

ఉ. 11.50

MR. CHAIRMAN: All Papers are deemed to have been laid on the Table of the House.

<u>సభాసమక్షంలో ఉంచిన పత్రము</u>

A copy of the 13th Annual Report of the Andhra Pradesh Meat Development Corporation Limited for the year 2006-2007 in compliance with Sec. 619-A of the Companies Act, 1956.

MR. CHAIRMAN: I have an announcement to make.

<u>ప్రకటన</u>

<u>గవర్నరు ప్రసంగంలో ముద్రారాక్షసం గురించి</u>

In the Governor's Address to Andhra Pradesh Legislative Assembly and Andhra Pradesh Legislative Council on 11-02-2008, there was a typographical error noticed.

In the printed book in Page-5 on Line-17, the figure ''Rs.30,886.85'' may be read as ''Rs.3,086.85''.

MR. CHAIRMAN: Now, the House is adjourned for Tea-Break for 10 Minutes.

(The House then adjourned at 11.52 A.M. for Tea-Break for 10 Minutes).

మ.12.10

( తేనీటి విరామం తర్వాత సభ తిరిగి 12.10 గంటలకు ప్రారంభమైనది. మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

MR. CHAIRMAN: Now urgent matters are to be discussed.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, గవర్నమెంటు ఇవ్వవలసిన స్టేట్‌మెంట్ కాపీలు ఇవ్వ లేదు.

ప్రకటన

**భారీ వర్షాల వల్ల కలిగిన నష్టం గురించి**

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, తమ అనుమతితో గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అసలు ఈ ప్రశ్నకి ధర్మాన ప్రసాదరావు గారు సమాధానం చెప్పాలి. వారు ఈవేళ విపరీతంగా వర్షం పడి, ఎక్కడ హెవీ లాసెస్ వచ్చాయో ఆ ప్రదేశాలు చూసి రావడానికి వెళ్లారు. వారు చూసి వచ్చేక రేపు వస్తే రేపు, ఎల్లుండి వస్తే ఎల్లుండి సమాధానం ఇస్తారు. నేను ఇప్పుడు తాత్కాలిక సమాచారం ఇస్తాను. This is most temporary, not correct enumeration. కరెక్టు ఎన్యూమరేషన్‌కి ఇంకా వాతావరణం అనుకూలించటం లేదు. స్థూలంగా వచ్చిన సమాచారం మాత్రమే నేను చెబుతున్నాను.

**<u>VISAKHAPATNAM</u>**:

1. Number of Houses damaged - 45

2. Number of Families effected - 16
3. Number of Relief Camps opened - 2
4. Number of Food packets distributed - 250
5. Number of persons injured 2

**PRAKASAM**

| | |
|---|---|
| 1. Number of persons affected | 6 |
| 2. Number of persons died | 3 |
| 3. Number of persons missing | 2 |
| 4. Number of houses damaged | 70 |
| 5. Number of camps organized | 6 |
| 6. Number of persons accommodated | 12,000 |
| 7.Number of food packets distributed | 6,000 |
| 8. Crop damaged area in Hectars | 53,884 |

మరల, ఎకరానికి ఎంత అనేది చూస్తే,

| | |
|---|---|
| 1. Paddy | 93, 652 Hectars |
| 2. Bengal gram | 35,434 |
| 3. Ground nut | 1365 Hectars |
| 4. Chillies | 2,212 |
| 5. Green Gram | 80 |
| 6. Black Gram | 580 |
| 7. Red Gram | 973 Hectars |
| 8. Sun Flower | 80 |
| 9. Cotton | 80 |
| 10. Tobocco | 3548 |
| 11. Batu Gram | 100 |
| 12. Coriogram | 80 |
| | 53,884 Hectars |

**SRIKAKULAM**

| | |
|---|---|
| 1. Green Gram | 2,765 Hectars |
| 2. Discoloration of paddy | 11,585 Metric Tonns |
| 3. Black gram | 3,417 |
| 4. Ground nut | 549 |
| 5. Sun flower | 80 hectors |
| 6. Chillies | 784 |
| 7. Onion | 90 hectors |
| 8. Sessamam | 388 |
| | ------- |
| | 8,127 Hectors. |

**GUNTUR**

| | |
|---|---|
| 1. Black Gram | 15,650 |
| 2. Maize | 7,212 |
| 3. Bengal Gram | 1600 |
| 4. Ground nut | 4,544 |

29, 006

Final enumeration will be taken up immediately after water recedes in the fields.

ఇప్పటికే చాలా చోట్ల ఫీల్డ్సులో నీళ్లున్నాయి. ఉదయం కలెక్టర్సుతో మాట్లాడేను. ప్రత్యేకంగా ప్యాడీ లాంటివి ఆరుగాలం పండించిన పంట కోతకోసి, రేపో ఎల్లుండో నూర్చుకుంటే కడుపు నిండు తుదనుకునే ఆశ పెట్టుకున్నవి నీటిలో మునిగిపోయాయి. డిస్కలరేషన్ ఎంత భాగం అవుతుంది? టోటల్ డ్యామేజి ఎంత? స్ప్రౌటింగ్ ఏమైనా వస్తుందా? ఇంకా ఒకటి రెండు రోజులు ఆగితే గాని చెప్ప లేము. ఒక రఫ్ ఎస్టిమేట్. అది కూడా పక్కా, ఫైనల్ అని చెప్పలేను. ప్రభుత్వం కూడా జాగరూకతతో చేయవలసిన సాయం చేయాలని ముఖ్యమంత్రి గారు అధికారులను ఆదేశించారు. అలాగే మంత్రులు కూడా ఇక్కడ నుంచి వెళ్లి, జరుగుతున్న రిలీఫ్ కార్యక్రమాలను చూసి, కలిగిన నష్టాన్ని మంచి, చెడ్డా విచారించడానికి వెళ్లారు. వారు రాగానే they will make a statement.

శ్రీ సిహెచ్. సీతారాములు : ప్రకృతి వైపరీత్యాలు వచ్చినపుడు కొన్ని నిబంధనలు ఉన్నాయి. ఒక యూనిట్ గ్రామమా? మండలమా? ఏది తీసుకోవాలి అనే దానికి పద్ధతులు ఉన్నాయి. ఆ పద్ధ తుల ప్రకారం నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించే అవకాశం లేదు. నిబంధనలలోను, చట్టంలోను మార్పులు తీసుకురాకుండా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించే అవకాశం లేదు. అందుకని ఆ విషయంలో రోశయ్య గారు తెలియజేస్తే మంచిది. అది లేకుండా, జనరల్‌గా రైతులను పరామర్శించి రావడానికి తప్ప ఇంకో మార్గం లేదు. గతంలో వడగండ్ల వాన పడినపుడు, అకాల వర్షాలు కురిసినపుడు అదే పరిస్థితి. ఎమ్మార్వోలు పోయి రాసుకుని వస్తారు. 6 నెలల తర్వాత సబ్సిడీ విత్తనాలో, రూ. 40 గాని 50 గాని ఏదో కంటి తుడుపుగా ఇస్తారే తప్ప, నష్టపోయిన వారికి నష్ట పరిహారం ఇచ్చే పరిస్థితి లేదు. గతంలో కూడా రెవెన్యూ అధికారులు మా చేతుల్లో ఏమీ లేదని, మేము ఏమీ చేయలేమని చెప్పారే తప్ప, న్యాయం ఏమీ జరగలేదు. కాబట్టి ఎకరానికి రూ. 15 వేలు నష్టపరి హారం చెల్లించాలి. ప్రకృతి వైపరీత్యాలు జరిగినపుడు ఆ ప్రాంతం ఒక యూనిట్ అది గ్రామమా, మండ లమా, ప్రాంతమా ఏ లెవెల్లో తీసుకోవాలి, ఎట్లా ఇవ్వాలనేది ఒక ప్రధానమైన విషయం. ఈ ప్రధానమైన విషయాన్ని చర్చించకుండా, ఫైనల్ చేయకుండా వట్టి మాటల వల్ల ప్రయోజనం లేదు. ఈ విషయంలో వారు సమాధానం చెప్పాలి.

శ్రీ కె. రోశయ్య : దయచేసి సీతారాములు గారు అర్థం చేసుకోవాలి. ఇదేదో దండగమారి స్టేట్ మెంటు,అక్కర లేదు అంటే, వినమని నేను ఎవరినీ బలవంతం చేయను. నేను బిగినింగ్‌లోనే చెప్పాను. ఇది ఒక రఫ్ ఎస్టిమేట్. ఇంకా వర్షాలు పడుతున్నాయి. రైతు కడుపుకు ఎంత కోత వచ్చిందంటే చెప్పడానికి వీలు లేని కోత అది. దురదృష్టకరమైన వాతావరణం. ఆలు లేదు చూలు లేదు. ఇంకా మనిషి వెళ్లడానికే అవకాశం లేదు. విలేజ్ యూనిట్‌గా పెడతారా, మండల్ పెడతారా అంటే ఎట్లా?

శ్రీ సిహెచ్. సీతారాములు : గతంలో న్యాచురల్ కెలామిటీస్ వచ్చినపుడు గ్రామాన్ని యూని ట్‌గా చేయడం లేదు.

శ్రీ కె. రోశయ్య : సీతారాములు గారూ, మీరు కూడా ఇంకో చోట ప్రభుత్వాన్ని నడుపుతు న్నారు. అక్కడ కూడా నిబంధనల ప్రకారమే నడుపుతున్నారు. ఈ ప్రభుత్వం, కలిగిన నష్టానికి సంపూర్ణంగా బాధతో ఉండి, శాసన మండలి సమావేశాలు జరుగుతున్నప్పటికీ, 304 లకు జవాబు చెప్పవలసి ఉన్నప్పటికీ సభ్యులకు మనవి చేయమని, తమకి, నాకు చెప్పి వెళ్లారు.

మిస్టర్ ఛైర్మన్ : నాకు చెప్పారు.

శ్రీ కె. రోశయ్య : ఒక పద్ధతి ప్రకారం, సరైన సమాచారం వచ్చేక, మీరు కూడా చెప్పినట్లు, ఎక్కువ మందికి సహాయం ఎట్లా జరగాలి? ఇప్పుడున్న గైడ్‌లైన్సు ఏమిటి? ఈ గైడ్‌లైన్సును ఎక్కువ మందికి సహాయం చేసేలా ఎలా మార్చగలుగుతాము? ఇది నష్టం తెలిశాక చేయాలి. మీరు చెప్పినట్లు అన్ని రకాలుగా సంపూర్ణమైన సానుభూతితో ఆలోచిద్దాం. రైతులకు నష్టపోయిన వారికి సహాయం చేయకూడదనే దృక్పథంలో లేమని మనవి చేస్తున్నాను.

మ. 12.20

శ్రీ డి. రామిరెడ్డి : అధ్యక్షా, రైతులు కాకుండా, కౌలుదార్లు చెనగ పంటలు వేస్తున్నారు. మనం ఇచ్చే సహాయం రైతులకు ల్యాండ్ ఓనర్స్‌కి పోతోంది. పేద కౌలుదార్లకు ఏమీ రావడంలేదు. ఖచ్చితంగా చెనగ పంటలో కౌలుదార్లకు రావాలి. గ్రామసభల్లో దానిని ఎన్యుమరేట్ చేయకుండా పోతే, వీరు ఇచ్చే సహాయం అంతా ల్యాండ్ ఓనర్స్‌కి పోతోంది. పంట పండించే కౌలుదార్లు, పట్టాదార్లు కలెక్టర్ల దగ్గర ఎంత మంది ఉన్నారో చూసి సహాయం ఇప్పించండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : ఫుల్ డిటేల్స్ వచ్చిన తరువాత డిస్కషన్ పెట్టిస్తారా?

MR. CHAIRMAN : This matter is going to come.

శ్రీ దాడి వీరభద్రరావు : మంత్రి గార్ని సమాధానం ఇప్పించండి.

## ప్రకటన
## శంఖారావం పేరిట జరిపిన MPTC సభ్యుల ఉద్యమము గురించి

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, తేదీ 8.2.2008న శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్, ఎమ్.ఎల్.సి., ఉయ్యూరు కృష్ణా జిల్లా (TDP) గారి ఆధ్వర్యంలో సుమారు 350 మంది M.P.T.C. సభ్యులు మరియు ఇతరులు కలెక్టరు నివాసమునకు వారి కోర్కెల సాధనకై మెమోరండం సమర్పించుటకు వచ్చి, బలవంతముగా కలెక్టరు నివాసము యొక్క ప్రహరీగేటు తీసుకొని లోపలికి చొచ్చుకొని పోవుట జరిగినది. పై సంఘటనకు ముందుగా సదరు MPTC సభ్యులు, వారి యొక్క కోర్కెల సాధనకై రాష్ట్ర వ్యాప్త ఉద్యమంలో భాగంగా, శంఖారావం పేరుతో కలెక్టరు కార్యాలయం వద్ద ధర్నాలు నిర్వహించుచూ, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు కార్యాలయం ఎదుట 8.2.2008 తేదీన మధ్యాహ్నం 3.20 గంటల నుండి 3.50 గంటల వరకు ధర్నా నిర్వహించినారు. సదరు ధర్నాకు

ఏలూరు వన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ అజమాయిషీతో బందోబస్తుని ఏర్పాటు చేయడం జరిగింది. బందోబస్తు నిర్వహిస్తున్న ఏలూరు వన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టరు, కలెక్టరు కార్యాలయం వద్ద ధర్నా చేయుచున్న ఎమ్పిటిసి సభ్యులు, ఒక్కసారిగా కలెక్టరు నివాసమునకు బయలుదేరుట గమనించి ముందుగా, కలెక్టరు నివాసము వద్దకు వెళ్లి మూకుమ్మడిగా MPTC సభ్యులు వెళ్లకుండా ఆపి, ప్రహరీని దాటి లోనికి వెళ్లి జిల్లా కలెక్టరు గార్ని గూర్చి సమాచారము తెలుసుకొని వచ్చుటకు లోపలికి పంపగా, అందుకు MLC అయిన శ్రీ బాబు రాజేంద్రప్రసద్ అంగీకరించక, పోలీసులపై పరుష పదజాలమువాడి గేటు తోసుకుని వెళ్లుచుండగా నిరోదించిన సబ్ ఇన్స్పెక్టర్ను మరియు వారి సిబ్బందిపై దౌర్జన్యము చేసి, త్రోసివేసి లోనికి వెళ్లినారు. మరియు కలెక్టరు నివాసంలోని కలెక్టరు గారు ఉన్న రూములోనికి మరలా అందరూ మూకుమ్మడిగా వెళ్లుట జరిగినది. సదరు ఘటన పిదప జిల్లా కలెక్టరు బాధిత పోలీసు సిబ్బందిని పరామర్శించారు. ఈ సంఘటనకు బాధ్యులైన ఎమ్.ఎల్సి. రాజేంద్ర ప్రసాద్ మరియు 35 మందిని అరెస్టు చేయటమైనది. సదరు సభ్యులందరిని 9.2.08న ఏలూరు మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా, వారికి రిమాండు విధించినారు. సదరు 36 మందిలో 9 మంది మహిళలు కలరు. వారందరిని ఏలూరు సబ్జైలు నందు అప్పగించుట జరిగినది. వారిని సబ్జైలులోపలి బంగారు వస్తువులు, బంగారు నానుత్రాడు అమతించరు. కావున వాటిని జాగ్రత్త పరుచుకొమ్మని సలహాయివ్వటమైనది. ఆ సలహామేరకు తొమ్మిది మంది మహి ళా ఎమ్.పి.టిసిలలో ఇరువురు వారి వారి వస్తువులను తీసి, వారి బంధువులకు అప్పగించగా మిగిలిన ముగ్గురు సబ్జైలు సిబ్బందికి అప్పచెప్పినారు. ఆ తొమ్మిది మందికి జైలు అధికారులు పసుపు కొమ్ము కట్టిన పసుపుతాళ్లను, తాళిబొట్టుగా మెడలో వేసుకొనుటకు ఏర్పాటు చేసియిచ్చినారు. సదరు 36 మందికి 12.2.2008న బెయిలు మంజూరై విడుదలయినారు. సదరు ఆడవారు తొమ్మిది మందిలో నలుగురు కాంగ్రేస్, నలుగురు తెలుగుదేశం పార్టీ వారు కాగా, ఒకరు ఇండిపెండెంటు సభ్యులు వున్నారు.

శ్రీ దాడి వీరభద్రరావు : జిల్లా కలెక్టరు కార్యాలయాలకు ఉద్యమాలుచేయడానికి వెళ్లేప్పుడు, మెమోరండం ఇచ్చేప్పుడు ప్రతిచోటా ఇదే సమస్య ఎదురౌతోంది. ముందుగా జిల్లా కలెక్టర్ ఆఫీసుకురమ్మని అప్పాయింట్మెంట్ ఇచ్చారు. వీరి ఆఫీసుకు వెళ్లినప్పుడు, రాష్ట్ర స్థాయి ఉద్యమంలో భాగంగా ఉంటే, బంగళాలో ఉన్నాను. అక్కడకు రమ్మని చెప్పారు. అక్కడకు రమ్మని చెప్పినందువల్లే వీరు అక్కడకు వెళ్లడం జరిగిందని తెలియజేస్తున్నాను. రాజేంద్ర ప్రసాద్ గారి సారధ్యంలో 35 మంది ఎమ్.పి.టిసి.ల్లో 9 మంది మహిళలు ఉన్నారు. వారంతా అక్కడకు వెళితే, పోలీసులు వార్ని లోపలకు వెళ్లడానికి వీల్లేదని, కలెక్టర్ గారు లేరని చెప్పి పంపించడం జరిగింది. కలెక్టర్గారు రమ్మన్నారని, కావాలంటే చెక్ చేసుకోండని వారు చెప్పినా కూడా, వీరు వెరిఫై చేసుకోకుం డా, కలెక్టర్ గారు లేరు, మీరు లోపలకు వెళ్లిడానికి వీల్లేదని, మీరు ఆ ఉద్ధేశ్యంతో రాలేదని అంటే ఘర్షణ జరిగింది. కలెక్టరు రమ్మన్నారు. కాబట్టి మేము లోపలికి వెళతామని వారు చెప్పడం జరిగింది. ప్రజా ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ అప్పాయింట్మెంట్ ఇచ్చిన తరువాత, ప్రజా ప్రతినిధులను లోపలకు వెళ్లనీయకుండా పోలీసు డిపార్ట్మెంట్ వారు అడ్డుకొన్నారు. మన తాలూకు చట్టాలు ఎట్లా ఉన్నాయంటే, ప్రజా ప్రతినిధుల తాలుకా విద్యుక్త ధర్మాన్ని ఎవరైనా అధికారులు ఆటంకపరిస్తే, దానికి పనిష్మెంట్ లేదు. కానీ ప్రజా ప్రతినిధులు అధికారులను ప్రశ్నిస్తే, వారికి 351,352 సెక్షన్స్ ఉపయోగించుకోవడం జరుగుతుంది. ఇక్కడ ప్రజా ప్రతినిధులను కలెక్టర్ రమ్మని అప్పాయింట్మెంట్ ఇచ్చినా కూడా పోలీసులు ఏ కారణంతో వారిని అడ్డుకొన్నారు. పోలీసు వారు వెళ్లి, కలెక్టర్ గారితో వార్ని రమ్మంటారా, వద్దా అని

అడగాల్సింది పోయి, ఎవర్నీ కూడా అలా చేయకపోవడం వల్లే ఇది జరిగింది. వారు లోపలికి వెళ్లిన తరువాత, జిల్లా కలెక్టర్, నేను మిమ్మల్ని పిలిచాను. వారెందుకు అడ్డుకొన్నారని మాట్లాడడం జరిగింది. అక్కడ నుండి వారు బయటకు వచ్చారు. ఏలూరులో ఆ జిల్లా స్థాయిలో ఉన్న ఇన్స్‌పెక్టర్స్, డి.ఎస్.పి.లు ఒక సమావేశంలో ఉండడం, ఇక్కడేదో జరుగుతోందని, ఏదో పాకిస్థాన్‌తో యుద్ధనికి వెళుతున్నట్లుగా మొత్తం పోలీసుశాఖ వారు జిల్లాలో ఉన్న పోలీసు యంత్రాంగం అంతా బయలుదేరి వచ్చారు. ఎమ్.పి.టి.సి.లు ఉన్న కలెక్టరు బంగ్లాదగ్గరకు వచ్చి పోలీసులు వచ్చారు. అక్కడ ప్రశాంతంగా ఉంది. ప్రజా ప్రతినిధులు వెళ్లిపోతున్నారు. వారిని వ్యాన్ ఎక్కమని చెప్పారు. అక్కడున్న లేడీస్ ఇందాక జరిగిన సంఘటనకు వారు మామూలై ఇళ్లకు పంపిస్తున్నారని అనుకొన్నారు. కానీ వారిని పోలీసు స్టేషన్‌కి తీసుకు వెళితే తెలిసింది. పోలీసు స్టేషన్‌కి తీసుకువెళ్లడం, ఇన్‌హ్యూమన్‌గా ట్రీట్ చేయడం, సెల్ ఫోన్స్ అన్ని ఆఫ్ చేయించారు. వారికి మంచినీళ్లు కూడా ఇవ్వలేదు. లేడీస్‌ని టాయిలెట్స్‌కి కూడా వెళ్లడానికి అవకాశం లేకుండా చేశారు. అసలు అక్కడ ఆ రకమైన ట్రీట్‌మెంట్ ఎందుకు వచ్చింది. పోలీసులు ఎక్సెస్‌గా బిహేవ్ చేశారు.

మ. 12.30

ఇది అయిపోయిన తర్వాత మహిళలను సెల్‌లో వేయడం జరిగింది. అప్పుడు కూడా ఇక్కడ జరిగిన విషయం ఏమిటంటె మహిళలు 9 మంది ఉండగా వారిని లోపలకు వేసేపుడు వారి మెడలలో ఉన్న మంగళ సూత్రాలను తీసి వేయమని చెప్పడం, బలవంతంగా తీసివేయండం అన్నది అందరికీ కూడా ఇబ్బంది కలిగించే వ్యవహారం . సెంటిమెంటల్‌గా అందరూ కూడా బాధపడేటువంటి వ్యవహారం కాబట్టి, మహిళాలోకం అంతా కూడా దీని గురించి చింతించ వలసిన ఆవసరం ఉంది. ప్రభుత్వం దీనిని చాలా సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం ఉంది. ఇందులో ఒక ఎస్‌టి మహిళ కూడా ఉంది. ఆవిడ చెప్పేదేమంటే మా తాలూకు మా షెడ్యూల్డు ట్రైబ్సు నిబంధనల ప్రకారంగా నిన్న మేము ఒక రాత్రి జైల్లో ఉన్న తర్వాత , మరి మంగళ సూత్రాన్ని తీసి బయట పెట్టిన తర్వాత తిరిగి మేము లోపలికి వెళ్లేట్లయితే మా భర్త మమ్మల్ని స్వీకరించేటువంటి పరిస్థితి ఉండదు. అక్కడ శుద్ధిచేసేటువంటి సిస్టమ్స్ అవి ఉన్నాయి. మేం చాలా కష్టపడేటువంటి పద్ధతులన్నానయని, మా కస్టమ్స్ అవి అంటూ ఆవిడ చాలా బాధపడుతూ, ఏడుపులూ పెడబొబ్బలూ పెట్టడం జరిగింది. కాబట్టి అసలు ఈ విధంగా చేయవలసిన అవసరం ఏం వచ్చింది? హిందూ సంప్రదాయానికి ప్రతీకగా ఉన్నటువంటి మంగళ సూత్రాలను తీసేటువంటి సిస్టం ఉంది అంటే , మరి మంగళ సూత్రానికి బదులు పసుపుతాడు వేయడం వంటిది ఎందుకు? బంగారపు తాడులో సూత్రాలను వేసుకోవడాన్ని బలవంతంగా తీసి వేసి, సంప్రదాయం అంటూ పసుపు తాడును వేసుకోవడం వంటివి చేయడం, ఈ విధంగా చేయడం అన్నది దుర్మార్గమైనటువంటి చర్య. ఇది హిందూ సెంటిమెంట్సును, మహిళా సెంటిమెంట్సును ఇబ్బంది పెట్టే, మహిళలను దెబ్బతీసేటువంటి చర్య కాబట్టి, ఇటువంటి వాటన్నింటి మీద ఒక సమగ్రమైన విచారణ జరిపించి , పోలీసులు చేసే ఎక్సెస్ బిహేవియర్‌ను ఖండించాలి. అందులో అన్ని పార్టీల వారూ ఉన్నారు. వారిని అబ్జెక్టు చేయవలసిన పరిస్థితి, వారిని లోనికి వెళ్లనీయకుండా చేయవలసిన పరిస్థితి ఎందుకు వచ్చింది? ఆ విధంగా అబ్జెక్ట్ చేసిన వ్యక్తులు ఎవరు? వారి మీద ఏమి చర్య తీసుకుంటారు? మరి ఈ మహిళలందరినీ ఈ తాళిబొట్లు తీసి వేసి బయట పెట్టేటువంటి పరిస్థితులు ఎందుకు ఏర్పడ్డాయి? అటువంటి వారి మీద ఏదైనా చర్య తీసుకోవాలి?

ఏ విధమైన చర్య తీసుకుంటారో చెప్పవలసిందిగా మంత్రి గారిని సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వై.వి.బాబూ రాజేంద్ర ప్రసాద్ : ఎంపిటిసిల సంఘం తరఫున మా మిగిలిపోయిన డిమాండ్స్ సాధన కోసం , రాష్ట్ర వ్యాప్తంగా గాంధేయ మార్గంలో, శాంతియుతంగా ఉద్యమం చేస్తున్నామండీ. అందులో భాగంగా 4 వ తేదీన శ్రీకాకుళం జిల్లా నుండి మొదలు పెట్టి విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాలో అనిన చోట్లా ప్రశాంతంగా కలెక్టర్సును కలసి ధర్నా చేసి మెమొరాండం ఇవ్వడం జరిగింది. వెస్టు గోదావరి జిల్లా వచ్చే సరికి కలెక్టరు గారికి నేను ముందుగా ఇంటిమేషన్ ఇచ్చానండీ. వారు మమ్మల్ని రమ్మనమన్నారు. మేము అక్కడికి వెళ్లి కలెక్టరు గారు రమ్మనమన్నారు మేం వెళతాము అంటే అక్కడ ఉన్న వన్ టౌన్ ఎస్ఐ దుర్గా ప్రసాద్ గారు మమ్మల్ని పర్మిట్ చేయకుండా, కలెక్టరు గారు లేరని చెప్పడం జరిగింది. ఇప్పుడే మీ ముందే మా ఎంపిటిసి గారు కలెక్టరు గారిని కలసి రావడం జరిగింది, మీరు కలెక్టరు గారు లేరంటారేమిటని అడిగితే , లేరు ఆఫీసుకు వెళ్లిపోయారని అన్నారండీ. కాదు వారు లోపలే ఉన్నారు. కనీసం నన్ను అయినా పంపించండి. నేను ఎమ్మెల్సీని , లోపలికి వెళ్లి చూసి వస్తాను. లేక పోతే వెళ్లిపోతానని చెప్పడం జరిగింది. అప్పుడు వారు మీరు ఎంఎల్సీ అయినా సరే పంపించడం జరగదని, ఆయన చాలా స్పష్టంగా, చాలా దురుసుగా జవాబు చెప్పడం జరిగింది.

దాని మీదట ఎమ్మెల్సీగా నాకు ఏవో కొన్ని ప్రొవిజన్సు ఉన్నాయి, వెళ్లే అవకాశం వుందనిచెప్పి నేను గేటు తీసుకుని లోపలికి వెళ్లడం జరిగింది. అప్పుడు నన్ను ఆ ఎస్ఐ గారు ప్రక్కకు తోసి వేయడం జరిగింది. తర్వాత కలెక్టరు గారి దగ్గరకు వెళ్లాము. వెళ్లిన తర్వాత వారికి జరిగిన విషయాలు వివరించి చెప్పడం జరిగింది. వారికి మీరు రమ్మనమని చెప్పినా సరే, సిసి గారు కబురంపించినా సరే పోలీసులు ఇలా ఆపి వేశారు, ఇది ఏమి దౌర్జన్యమండీ అని అడిగితే, ఆవిడ పోలీసులది చాలా తప్పని మాముందు చాలా స్పష్టంగా చెప్పడం జరిగిందండీ. నేను వారికి ఇంటర్వ్యూ ఇచ్చానని ఖచ్చితంగా చెప్పడం జరిగింది కూడా . కాని ఇక్కడ అన్యాయంగా మా మీద కేసులు పెట్టి, మేము కలెక్టరు గారి ఆఫీసు వద్ద నుండి బయటకు రాగానే , అక్కడ పోలీసులు దరిదాపు 50 మంది అధికారులుండి మూక ఉమ్మడిగా మా ఎంపిటిసిల మీద దాడి చేయబోయారు. అప్పుడు నేను అడ్డుపడి మా ఎంపిటిసిలను అరెస్టు చేయడం కాదు. జంగారెడ్డి ఎంపిటిసి, కాంగ్రెసు పార్టీకి చెందిన ఎంపిటిసి వెంకటేశ్వర రావు మీద పోలీసులు దౌర్జన్యంగా వ్యవహరించబోతే, నేను అడ్డుపడితే కానిస్టేబులును కొట్టాడని చెప్పారండీ. అలా కాదు, ఏం జరిగిందో నేను చెబుతానంటే, వాళ్లు వినం అన్నారండీ. అయితే, అతనిని అరెస్టు చేసే ముందు నన్ను అరెస్టు చేయమని నేను అన్నానండీ. అప్పుడు వారు ఎమ్మెల్సీ అయితే ఏమిటని బలవంతంగా అరెస్టు చేసి తీసుకుపోయి కేసులు పెట్టారండీ. అక్కడ వారి పోలీసులకు దెబ్బలు తగిలాయన్నారండీ. ఎక్కడ తగిలాయి? ఎంతమందికి తగిలాయి అన్నది విచారించకుండా కేసులు పెడుతున్నారండీ. ఎంపిటిసిల మీద మొత్తం నాతో కలసి 36 మంది మీద కేసులు పెట్టారండీ. 9 మంది మహిళలున్నారు. అందులో 16 మంది కాంగ్రెసు పార్టీకి చెందిన ఎంపిటిసిలు, 20 మంది తెలుగు దేశం పార్టీకి చెందిన ఎంపిటిసిలు ఉన్నారు. మొత్తం అందరి మీదా కలిపి పెట్టారండీ. అప్పుడు మేం చెప్పామండి ఒక మహిళా ఎంపిటిసి తాతా శ్రీదేవి అనే ఆవిడకి కంటి మీద దెబ్బతగిలిందండీ. మేము అప్పుడు మీరు మా మీద కేసులు పెడుతున్నారు కాబట్టి మేము

కూడా కేసు వేస్తాము తీసుకోమంటే , అసలు సుతారాం కేసు తీసుకోలేదండీ. ఒకళ్లనొకళ్లను మాట్లాడుకోనియలేదు. నన్ను తీసుకుపోయి ఎస్ఐ రూంలో పెట్టారు. ఎంపిటిసిలను తీసుకు పోయి చెట్టు ప్రక్కన రూంలో పడేశారు. మహిళా ఎంపిటిసిలను పైన డాబా పైన పడేశారు. తినడానికిగాని, త్రాగడానికి గాని ఏమీ ఇవ్వకుండా, కనీసం త్రాగడానికి నీళ్లు కూడా ఇవ్వకుండా , సెల్ ఫోన్సు లాక్కుని మేము ఏదో విదేశీయుల లాగా, పాకిస్తానీయులను నిర్బంధించినట్లు, ఇంకా అంతకంటే ఎక్కువగా చేశారు. అసలు ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం నడుస్తోందా? లేదా నియంతృత్వం నడుస్తోందా అని నిజంగా మాకు అనుమానం వచ్చిందండీ. మనస్ఫూర్తిగా చెబుతున్నానండీ. పీపుల్సు గ్రూప్స్ అనీ, పీపుల్స్ రైట్సు అనీ, మానవ హక్కులనీ ఏవో గ్రూప్పు పోలీసుల గురించి చెబుతూ ఉంటే, పోలీసులు ఇంత తీవ్రంగా ఉంటారా అని నేను అనుకునే వాడిని. నమ్మే వాడిని కాదు. ఎక్కువగా చెబుతున్నారని పేపరు చదువుతూ నేను అనుకునే వాడిని. కాని నిన్న పోలిసులు మాపై ఈ విధంగా చేసిన తర్వాత, ఈ పోలీసుల ప్రవర్తన చూసిన తర్వాత నాకు తెలిసి వచ్చింది. వారు చెప్పింది తక్కువే, అంతకన్నా ఎక్కువగానే వీరు చేస్తున్నారని నాకు తెలిసింది. పోలీసులు మా మీద కేసులు పెట్టారు. ఓకే. అధికారం వారి చేతిలో ఉంది, చట్టం వారి చేతిలో ఉంద కాబట్టి , బలం వారి చేతిలో ఉంది కాబట్టి మా మీద కేసులు పెట్టారు. మరి మేం ఇచ్చిన కేసులు కూడా తీసుకోవాలి కదా అధ్యక్షా. వారు అడ్డగోలుగా, చివరికి మహిళలను కూడా అర్థ రాత్రి వరకూ బయటకు పంపించమని ఉంచితే , అర్థ రాత్రి స్థానిక ఎమ్మెల్యే వచ్చి చెబితే అర్థ రాత్రి పన్నెండు గంటల తర్వాత ఆ మహిళలను బయటకు పంపడం జరిగింది. మరలా మహిళలను లోనికి తీసుకు పోతూ టూ టౌన్ ఎస్ఐ గోవింద రాజులు గారు, మహిళలచేత బలవంతంగా తాళిబొట్లు తీసి వేయించడం జరిగింది. ఇది నా కళ్ల ముందు జరిగింది అధ్యక్షా. మగవాళ్లను కూడా మొలతాళ్లు ఉండ కూడదని తీసి వేయించడం జరిగింది. అదేంటండీ, మొలతాళ్లను తీయించడం అంటే , ఇంకా నయం , మొత్తం మీ గుడ్డలన్నీ విప్పదీయించాలి, ఉత్త డ్రాయరు మీద నుంచోబెట్టాలని ఆ ఎస్ఐ అన్నారండీ. మీకు కావాలంటే , ఎంపిటిసిలను మీ ముందు తీసుకు వచ్చి ప్రొడ్యూస్ చేస్తానండీ. నేనేదో తెలుగు దేశం వాడిని చెబుతానని కాదు. కాంగ్రెసు వాళ్లు కూడా ఉన్నారు. వారు కూడా చెబుతారండీ. ఎంత ఇల్‌ట్రీట్ చేశారంటే, మహిళలను తాళిబొట్లు తీసి వేయమని తీసుకున్నారండీ. ఆ విధంగా చేస్తారండీ? గాజులు రావడం లేదు మట్టి గాజులంటే, వాటిని బలవంతంగా చేతులు పెట్టి పగలగొట్టించారండీ. ఇంత అరాచకమా అధ్యక్షా? అసలు మేం ఏం తప్పు చేశాం అధ్యక్షా? మాకు ఉన్న ఇబ్బందులను చెప్పుకోవడానికి వెళితే, మా మీద ఈ విధంగా కేసులు పెట్టడం ఏమిటండీ? అదేమంటే , అక్కడ పోలీసులు బహిరంగంగా స్టేట్‌మెంట్సు ఇస్తున్నారు. తిట్టడం చేస్తున్నారు. ఎమ్మెల్సీలు అంటే కొమ్ములుంటాయా? ఎమ్మెల్సీలంటే కళ్లు నెత్తికెక్కుతాయా అన్నారండీ.

( ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం. )

ఆహా! ఓహో! కాదండీ? దయచేసి మీరంతా మానవత్వంతో ఆలోచించండి. ఏదో ఈ రోజు నాకు జరిగిందని మీరు ఊరుకోవచ్చు . ఏదో చిన్న పదవులలో ఉన్న ఎంపిటిసిలకు జరిగిందని మీరు ఊరుకోవచ్చు. కాని పోలీసులను ఆ తరహా పద్ధతిలో ఎంకరేజ్ చేస్తే, ఏ ప్రభుత్వం అయినా సరే, రేపు మా ప్రభుత్వం వచ్చినా సరే.... పోలీసులు అలా చేయడం చాలా తప్పండి. అధ్యక్షా, ఎంత దారుణంగా, ఎంత అన్యాయంగా జరిగిందండీ? మాకు మంచి నీళ్లు ఇవ్వక పోయినా బాధ పడలేదు. మా కేసు తీసుకోక పోయినా బాధ పడలేదు. కాని మహిళా ఎంపిటిసిలు , బయటకు వచ్చి

కనపడటానికి కూడా సిగ్గుపడేటువంటి ఎంపిటిసిలను పది మందిలో తాళి బొట్లు తీయించి, చివరకు గాజులు పగులగొట్టించి చాలా దారుణంగా అవమానించారు. చివరకు మంత్రి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ఆయన చెబుతున్నారు . ఇది డిస్కషను కాదు అధ్యక్షా. ఒక్క నిమిషం అండీ.

మ.12.40

ఒక్క నిమిషం అధ్యక్షా, మంత్రిగారు చెపుతూ చెప్పారు, మంత్రిగారి స్టేట్‌మెంట్‌లోనే వుంది. ఎనిమిదవ తేదీన 3.20 నిమిషాల నుండి 3.50 ని.ల వరకు కలెక్టర్ గారి కార్యాలయం ముందు ధర్నా చేశామని. ధర్నా చెసిన తరువాత మీ యస్.ఐ గారు మమ్ములను అయిదుగురిని లోపలికి వెళ్లమన్నారండి. లోపలికి వేళ్లామండి చాలా శాంతియుతంగా. కలెక్టర్‌గారు అక్కడ లేరన్నతరువాత, మళ్లీ ఫోన్ చేసి క్యాంప్ ఆఫీసులో ఉన్నారంటే అక్కడకు రమ్మనమంటే, అక్కడకు వెళ్లామండి. మేము, హోం మినిస్టర్ గారికి మీ ద్వారా విజ్ఞప్తి చేసేదేమిటంటే, 5 జిల్లాలలో ఇదే సిస్టం నడిచిందండి. శాంతియుతంగా కలెక్టర్ ఆఫీసుకు వేళ్లా ధర్నా చేశాం. అయిదుగురినో పదిమందినో పంపిస్తే వెళ్లి మెమోరాండం ఇచ్చివచ్చాం. ఇక్కడ పశ్చిమ గోదావరిలో కూడా ఆఫీసు ముందు, కలెక్టర్ కార్యాలయం ముందు అలాగే శాంతియుతంగా ధర్నా జరిగింది. అదే యస్.ఐ మమ్ములను పంపించారు. కాని కలెక్టర్ బంగాళా దగ్గరకు వేళ్లేసరికి, ఈ అర గంటలో ఆయనలో ఏమి మార్పువచ్చిందో, లేక మేమేమన్నా అర్ధ గంట నడివెళ్లేసరికి గుండాలుగా, రౌడీలుగా తయారైపోయి, వాళ్లను కొట్టేస్తామా అధ్యక్షా, మీరు ఆలోచించండి. అక్కడకు వెళ్లేసరికి అది జరిగింది.

అలాగే యం.పి.టి.సి సభ్యులు ఒక్కసారిగా జిల్లా కలెక్టర్ నివాసంలోకి బయలుదేరడం గమనించామంటున్నారని. అక్కడ లేరని చెప్పిన తరువాత యస్.ఐగారికి కూడా మేము బంగళా దగ్గరకు వెళ్లుతున్నాం, కలెక్టర్ గారు అక్కడకు రమ్మని చెప్పారని చెప్పాం. యస్.ఐ గారు కూడా మా వెనకాలే మమ్ములను ఫాలో అయ్యారు. అదేరకంగా, అందరం మూకుమ్మడిగా వెళ్లామని చెపుతున్నారు. మొదట నన్ను పంపించమని నేను రిక్వేష్ట్ చేసిన తరువాత, ఆయన దానికి అంగీకరించకపోవడంతో నేను వెళ్లిన తరువాత ఒక్కోక్కరిగా మాత్రమే రావడం జరిగింది. అలాగే పరుష పదజాలం వాడి గేటు త్రోశామని అంటున్నారు. వాళ్లు ఎంత ధారుణంగా పరుషపదజాలం అలాకాదు, ఇలాకాదు అధ్యక్షా. మా మహిళా యం.పి.టి.సిలను పట్టుకొని, మీరు బజారు మనుషులు, మీకెందుకు రాజకీయాలు, మీకెందుకు పదవులు, రోడ్డు మీద పడి తిరుగుతారా అని చెప్పి, ఇంకా నేను సభలో చెప్పుకోవడానికి నిజంగా సిగ్గుపడుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అధ్యక్షా, ఇక్కడ మన సభలో ఒక సభ్యుడు తనకు అగౌరవం జరిగిందని, తనతోబాటు ఇతర ప్రజాప్రతినిధులకు అగౌరవం జరిగిందని, తానేమి ఇతర దౌర్జన్య కార్యక్రమాలలో పాల్గోనలేదని, నిండు సభలో మీ ఎదుట, అటు ప్రభుత్వ పక్షం, ఇటు ప్రతి పక్షం వున్న సభలో చెప్పారు. నా అభిప్రాయం ఆయనకు సంబంధించిన అంశాన్ని, రెండుగా చూడాలని నా అభిప్రాయం. ఒకటి డైరెక్ట్‌గా ఆయనకు సంబంధించిన అంశాన్ని ఈ అంశాన్ని ప్రివిలేజస్ కమిటీకి పంపిస్తే మంచిదనే అభిప్రాయంతో నేనున్నానండి. ఇక రెండవది, ఇతర ప్రజాప్రతినిధులు, అక్కడి కలెక్టర్‌గారి ప్రవర్తన, తాళిబొట్లు తీసుకున్నారా, ఆనవాతీగా ఏన్నోసార్లు తాళిబొట్లు మారుస్తారనే

అభిప్రాయం అవసరం లేదండి. దానికి సంబంధించినంతవరకు ఎంక్వారీ హోం మినిస్టర్‌గారు చేయించాలని కోరుతున్నాను.

(ట్రేజరీ బెంచీల నుండి అంతరాయం)

అధ్యక్షా, ఈ రెండవ అంశం తాళిబొట్టు తీయడం, బలవంతంగా తీయించారు లేదా ఆనవాతీ వుంది అక్కడ అవసరం వస్తే, పసుపుకొమ్ము కట్టించారు. చట్టాన్ని ఎవరు ఉల్లంఘించారు. వీటికి సంబంధించిన రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పరిశీలన చేయాలి. మనము కూడా చర్చించవచ్చు. ఇది అన్ని పార్టీలకు సంబంధించిన అంశం గనుక హోం మినిస్టర్‌గారు ఇంపార్షియల్ ఎంక్వారీ బై యాన్ అఫీషియల్ చేపించాలి. అనేక సందర్భాలలో అన్ని జిల్లాలలో అందోళన చేస్తు ఇక్కడకు వస్తే, ఈ జిల్లాలోనే ఇటువంటిది వచ్చిందని అన్నారు కాబట్టి. దయచేసి ప్రభుత్వం తరపున ఇంపార్షియల్ ఎంక్వారీ చేపించడానికి మంచి అధికారులను పంపించాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN : I am not allowing.

SRI PUVVADA NAGESWARA RAO : It is the property of the House.

శ్రీ బి.మోహన్ రెడ్డిః అధ్యక్షా, మాకు అవకాశం ఇవ్వండి.

MR. CHAIRMAN : That is why I have given my ruling. That belongs to the House. It is the property of the House.

శ్రీ చేరుపల్లి సీతారాములుః అధ్యక్షా, ఒక యం.ఎల్.సికి అవమానం జరిగింది.....

(అంతరాయం)

MR. CHAIRMAN : Please take your seat. I have given enough time because you have given notice.

(గౌరవ సభ్యులు బి.మోహన్ రెడ్డి మరియు శ్రీ చేరుపల్లి శీతారాములు తమతోటి యం.ఎల్.సికి జరిగిన అవమానం పై చర్చించడానికి తమ అవకాశం ఇవ్వాలని అంతరాయం కల్గించారు)

MR. CHAIRMAN ; I am not allowing. Let us hear from the Minister for Home. I am not giving mike to anybody. Everybody should obey. You have given notice yesterday. I said 'I admit'. You have spoken. I have given opportunity to the concerned Members also. Even then, Sri Puvvda Nageswara Rao wanted to say the same thing repeatedly. Although the Home Minister had the work in the other House, keeping in view the importance of the issue, he has come here. He has agreed to give reply. Let the Minister complete..

శ్రీ కె.జానారెడ్డిః అధ్యక్షా, నేను అక్కడ జరిగిన విషయాలలో వారు చెప్పినటువంటి పాయింట్‌లోనే రెండుతోటి నేను పూర్తి చేస్తాను. ఒకటి ఎక్సెస్ ఎవరు కూడా అతి చేయకుండా

ఉండడం చాలా అత్యవసరం. పోలీసు అతి చేసినా కూడా అది సరి అయినది కాదు. ఆందోళన కారులు అతిచేసిన కూడా అది సరి అయినది కాదు. ఆ క్రమంలో ఎవరి డ్యూటీ వాళ్లు సవ్యంగా చేసినారా? లేదా? అనేటువంటిది ఇక్కడ మన చర్చ. దానికి అవసరమైన విచారణ అని కొందరన్నారు లేక సమాచారం కూడా ఉన్నది.

ఆ తరువాత ఇది నేను వివరణ విశ్లేషణ చేసే బదులు, అయిదు మందికి పర్మిషన్ ఇచ్చినారు, అయిదు మందిని అలో చేసినారు. అపాయింట్‌మెంట్ ఇచ్చినారు కాని కేవలం నలుగురైదుగురు మాత్రమే వచ్చి మెమోరాండం సమర్పించమని. అదే విషయాన్ని అక్కడ కలెక్టర్ లేకుంటే, ఇక్కడకు వచ్చినారు, ఇక్కడికి వచ్చినప్పుడు వీళ్లతోబాటు పోలీసులు అక్కడికి వచ్చారు. కొద్దిమంది పోవాలనే అంశం అక్కడ రైజ్ అయ్యింది. లేదు అందరూ ఒకేసారి పోవడంతో, ఆపడానికి ప్రయత్నం చేశారు, ఆపడానికి ప్రయత్నం చేసినప్పుడు వచ్చినటువంటి ఘర్షణ, పదజాలం, ఇతర విషయాలు గందరగోళం. దాని తరువాత, వాస్తవ అవాస్తవాలను ఇక్కడ నేను నా సమాచారం మేరకు చెప్పడం, వారు వారి సమాచారం మూలానే చెప్పడం అనే అంశం కంటే, సభ్యులు నాగేశ్వరరావుగారు తెలియజెసినట్లుగా మరియు సభ్యులు రాజేంద్ర ప్రసాద్ గారు ఇంకొక పోయింట్ చెప్పినారు – కలెక్టర్ గారే అక్కడ పోలీసులు చేసిన విషయం మీద బాధ పడ్డది అని చెప్పినారు. కాబట్టి, కలెక్టర్ గారు విచారణ చేసి వారు నివేధిక ఏదిస్తే అది న్యాయం చేస్తాం.

మ.12.50

సభ్యులు ప్రివిలేజ్ కమిటీకి రిఫర్ చేయమని చెప్పారు .

MR.CHAIRMAN:- Let the matter come before me, let the notice be given to me I will take a decision. I have taken note of your suggestion.

(అంతరాయం)

శ్రీ చేరుపల్లి శీతారాములు:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెప్పేటప్పుడు బహుశా క్రింది పోలీసు అధికారులు వ్రాసిచ్చిన సమాధానం చదివిండని అనిపిస్తున్నది.

శ్రీ కె.జానారెడ్డి:- మీరుమాట్లాడేటప్పుడు ఇందాకే రోశయ్యగారు చెప్పారు నేను డిక్టేట్ చేసింది వాళ్లు వ్రాసినారు. అట్లాగే నేను చెప్పేది ఇప్పుడు మీరు వింటున్నారు . మీరు వినేది ఇప్పుడు నేను రిసీవ్ చేసుకుని మాట్లాడుతున్నాను . This is the government command. అది సభ్యులెవరైనా దృష్టిలో పెట్టుకోవాలి . వ్రాసిచ్చింది చదివినారు లేకపోతే వాళ్లు చెప్పింది చెప్పినారు. Here, we are ప్రభుత్వాన్ని పరిపాలన చేయడానికి ఉన్నటువంటి మేము అన్ని వివరాలు, విషయాలు తెలియజేసిన తర్వాత మేము నిర్ణయించిన ప్రకారమే ఇక్కడ సమాధానం ఇవ్వడం జరుగుతుంది . ఇక్కడ నేను మాట్లాడుతున్నానంటే నేనే చెబుతున్నది అది, నేనే మాట్లాడుతున్నది . ఎవరో చేయడానికి వీలు లేదు .

శ్రీ చెరుపల్లి సీతారాములు:- సార్, మొదటి విషయం ఎం .ఎల్.సి గారి నాయకత్వంలో కలెక్టర్‌ని కలువడానికి వెళ్లారు .

MR.CHAIRMAN:- You come to the point . You are wasting the time

శ్రీ చెరుపల్లి సీతారాములు:- ఎం .ఎల్.సి గారి నాయకత్వంలో కలెక్టర్ గారిని కలవడానికి కూడా అవకాశం ఇవ్వనంత దౌర్భాగ్యం ఉందా? ఆనందం, అవకాశం ఇస్తే ఈ సమస్య వచ్చేది కాదు ఒకటి. రెండవ విషయం ఏమిటంటే తాలిబొట్లు తీశారు, తర్వాత పోలీసు వాళ్లే మళ్లీ పసుపు కొమ్ములు కట్టినటువంటి తాళ్లు ఎందుకు ఇవ్వాలి, తీసేదెందుకు, ఇచ్చేదెందుకు. ఆ విషయాన్ని కూడా పరిశీలించాలి . తరువాత ఇంకొక విషయమేమిటంటే అసలు ధర్నా చేసిందే 350 మంది . కలెక్టర్ దగ్గరికి వెళ్లేది అయిదుగురు . పోలీసులకు ఈ 40 మందిని కంట్రోల్ చేయగలిగే శక్తి లేదా అధ్యక్షా. 40 మందిని కంట్రోల్ చేయగలిగిన శక్తి మన వ్యవస్థకు లేదా? పోలీసు వాళ్లను పెట్టాము అంటున్నాము

MR. CHAIRMAN:- Are you conducting trial? Everybody wants to be a Prosecutor.

శ్రీ చేరుపల్లి సీతారాములు:-అయిదుగురు వ్యక్తులు పోలీసు వాళ్లను కొట్టడం సాధ్యమా? పోలీసు వాళ్లకు దెబ్బలు తగిలాయా? వాళ్లను హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారా? అసలు డాక్టర్ సర్టిఫికేట్ వచ్చిందా? ఏ కారణం చేత వాళ్ల మీద కేసులు పెట్టారో తెలియజేయాలి .

(శ్రీ వై.వి బాబు రాజేంద్రప్రసాద్ మహిళా యం.పి.టి.సీల తాలిబొట్లు తెంచిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలి అని నినాదాలు చేశాడు .

మ.1.00

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: సీతారాములు గారు: Nothing will go on record, I am not allowing, Please sit down.

(అంతరాయం)

ఒక్కటండి, వీరభద్రరావు గారు, ఒక ఇన్‌సిడెంట్ జరిగింది అని చెబుతున్నాడు, ఐదు జిల్లాలు తిరిగివచ్చాడు, శుభ్రంగా చేశాను, అంతా బాగుంది, ఎక్కడ ఏమి జరుగలేదు అని, ఒక ఇన్‌సిడెంట్ ఏలూరులో జరిగింది, ఆ ఇన్‌సిడెంట్ గురించి, వినండి సార్, వినండి, ఆ ఇన్‌సిడెంట్ గురించి నేను రిపోర్టు తెప్పిస్తానని చెప్పాడు, please take your sit, నేను ఏమి చెబుతున్నానో వినరాదు, please sit down, అందు వల్ల నేను చెప్పేది ఏంటంటే, I leave given enough time to leader of the opposition to move the motion under 311, తరువాత, మీరు యం .ఏల్.సి. కాబట్టి concerned party, ఒక incident కు, ఒక ఇన్‌సిడెంట్ జరిగిన తరువాత, రిపోర్టు తెప్పిస్తానంటే హౌస్ జరుగనీయకుడదని మీరు నిర్ణయిచ్చుకుంటే ఎట్లా? చెంగలరాయుడు, ప్లీజ్ సిట్ డౌన్. బయటి వాళ్లు కూడా తెలుసుకుంటారు ఏమి జరుగుతుందని.

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, నేను మొదటనే మనవి చేస్తున్నాను. ఇది పెద్దల సభ అనేటటువంటువంటిది.

మిస్టర్ ఛైర్మన్ : ఏమి పెద్దల సభ జరుగుతుందండి ఇది, అవకాశం ఇచ్చాం, మాట్లాడిచ్చాం, రిపోర్ట్సు ఇస్తా మన్నారు. రిపోర్ట్సు కోసం వేయిట్ చేయమంటే, లేదు ఇప్పుడే కావాలంటే, ఏమి ఇది, చట్ట సభ అని ఎట్లా అనుకుంటారండి.

శ్రీ కె. జానా రెడ్డి : సభ గమనించాలి అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మన్: ఏమి సభ, సభ జరగాలంటే ఎట్లా జరుగుతుందండి. అందరూ సహకరించాలి. జరిగింది పొరపాటు, ఆ పొరపాటుకు రిపోర్టు ఇస్తామన్నారు. హోం మినిస్టర్ గారు, Hon'ble Minister,

(అంతరాయం)

శ్రీ కె. జానా రెడ్డి : ఇతర గౌరవ floor leaders, వాళ్లు కూడా ఇచ్చిన సూచనను నేను దృష్టిలో పెట్టుకొని, జరిగిన విషయాన్ని నేను తెలియజేసిన తరువాత, ఒక వేళ విచారణ కావల్సివుంటే విచారణ చేయిస్తానని చెప్పిన తరువాత, ఇక్కడ నా సమాధానం వుంటు వుండగానే అందరిని ఆపాము కాని, ఒక సభ్యున్ని ఆపలేకపోతున్నాం . అక్కడ పరిస్థితి ఎలాంటిదో ఈ సభ అంతా గమనించాలి. అయితే కనీసం సమాధానం వచ్చిన దాక, అందుచేత గౌరవ సభ్యులు గమనించాలి. ఇప్పుడే సీతారాములు గారు తెలియజేసినారు, మాన్యుల్, కొన్ని వివరాలు, నిజమే, తాళిబొట్టు తియకూడదన్న నిబంధనలకు వ్యతిరేకంగా, ఎందుకు తీసినారని ఒక సభ్యుడు లేవనెత్తినాడు. ఆ విషయాలు సభ తెలుసుకొవాలనేటువంటి అవసరం వుందా లేదా, ఒక వేళ అది జరిగివుంటే, ఏ విధంగా చేయాలనే అవసరం వుందా, లేదా? అక్కడ జరిగినటువంటి విషయం మీద మేము మాట్లాడుతున్నామనేటటువంటిదే కొన్ని సార్లు సముచితం కాదనేది మీకు గుర్తు చేస్తున్నాను. ఆ తరువాత ఈ సెక్షన్స్ ఎందుకు పెట్టినారు అనేటటువంటి విషయం మీరు చెప్పినట్లుగానే ఏదైతే దెబ్బలు కొట్టినారో, ఇన్‌జురీస్ ఉన్నాయా, ఆసుపత్రికి పోయినారా. ఇన్‌జురీస్ లేవుకాబట్టే, దెబ్బలు కనిపించలేదు కాబట్టి 353 పెట్టినాము. నిజంగా 353 వుంటే కేవలం నెట్టడం, ఇప్పుడే వారే చెప్పినారు, పోలీసు యస్ . ఐ. గారు నన్ను త్రోసినారని.

(అంతరాయం)

శ్రీ కె. జానా రెడ్డి : ఇప్పుడు రికార్డు తీయండి. అయిన దాని అర్థం ఓ.కే.. ఘర్షణ పడ్డారు, ప్రక్కకు తప్పించినారు. ప్రక్కకు తొలగమన్నారు. లేకపోతే ఆయన ఎదురువస్తే ఆయనను నెట్టుకొని మీరు వెళ్లిపోయినారు అనుకొండి, ఏదైనా సరే అది 353.

శ్రీ దాడి వీరభద్ర రావు: ఎవరు ఎవరిని అడ్డుకున్నారండి ఇక్కడ, ప్రజా ప్రతినిధులను వారు అడ్డు కోవచ్చా?

(అంతరాయం)

శ్రీ కె. జానా రెడ్డి : వీరభద్రరావుగారు మీరు ప్రతి మాటుకు ఒకసారి లేచి మాట్లాడితే, ఇక్కడ సభకు, బయటికి ఏమన్నా భేదం వుంటుంది చెప్పండి? ప్రజాస్వామ్య పద్ధతులో,ప్రభుత్వ పరిపాలనా తీరులో, కొన్ని పద్దతులుంటాయి. ఆ పద్దతులను మీరు సూచిస్తున్నారు. ఆ పద్దతులను అనుసరిస్తాం .అనుసరించి తగిన చర్య తీసుకుంటాం . ఇది గమనించండి. మన ఆవేశం ఒక్కటే ముఖ్యం కాదు అనేటటువంటి విషయాన్ని కూడా మీరు గమనించండి. మీరు లేవనెత్తినటువంటి విషయాల్లోనే ఇది మీరు అసలు అక్కడ పోలీసు పాత్ర నిర్వహిస్తుందా, లేదా ఎక్సెస్ చేయాలని ఏమన్నా ఉద్దేశమాండి. మీరు ఒక్కసారి గమనించండి. మీరు అందరూ కూడా ప్రభుత్వాల్లో వున్నారు. అటువంటి ఎక్సెస్ చేసేటటువంటి ఏ పోలీసును కూడా సహించనవసరం లేదు, Irrespective of the parties or any government, ప్రజా ప్రతినిధికి గౌరవం ఇవ్వాల్సినవసం వుంది. ఆతరువాత అక్కడ ప్రజాస్వామ్యహితంగా జరుగేటటువంటి యొక్క ధర్నాలు గాని, సత్యాగ్రహాలు గాని వాటిని ఓపికతోటి, ప్రజలకు అర్థమయ్యేవిధంగా వున్నంత సేపు దాన్ని గమనించాల్సి వుంటుంది. కాని ఏదైనా ఎక్సెస్ వున్నటువంటి సమయంలో ఎవరి పాత్ర వారు నిర్వర్తించాల్సి అవసరం వుందా, లేదా, పోలిసులు అక్కడ అసలు డ్యూటీ చేయాల్సిన అవసరం వుందా, లేదా, మీరంతా ప్రొటెక్టు కేసులు పెట్టుకున్నారు, ఎందుకు పెట్టుకున్నారనేటటువంటి విషయాన్ని గమనించాల్సిన అవసరం వుందా,లేదా, కాని అతను నిర్లక్షంగా వ్యవహరించినా, లేక పోతే అతను ఎక్సెస్ గా వ్యవహారించినా ఎవరైనా తప్పుని సరిగా చర్య తీసుకుని మనం బ్యాలెన్స్ చేయాల్సినటువంటి అవసరం వున్నది. దానిని నేను గమనిస్తున్నాను, స్వీకరిస్తున్నాను. Whether it is or not అనేది విచారణలో తేలుతుంది. అది అర్థం చేసుకోమని మీకు తెలియజేస్తున్నాను. ఇంకొక విషయం నిబంధనలున్నాయా అనేది ప్రశ్న, నిబంధనలున్నాయి, ఇది కనుఫ్యూజ్‌గా అక్కడున్నటువంటి ఆఫీసర్లు అప్లయ్ చేసుకునేటటువంటి పరిస్థితిని బట్టి వున్నది. జైలు నిబంధనలు - jewelery or other valuable properties shall be made up with a separate packet shall be seized by the Deputy Jailor in the presence of the Superintendent and the prisoner and the valuable ఆందు చేత వాల్యుబుల్ ఏమున్నా కూడా తీయాలి అని వున్నది, ఒక చోట, ఇంకొక చోట కూడా చెబుతున్నాను మీరు చెప్పింది కూడా, కాని భర్త వుండి ఫిమేల్ అయినటువంటి ప్రిజనర్‌కు తాళిబొట్టు తీయనవసరం లేదు అని వున్నది. కాని ఇక్కడ వాల్యుబుల్ తాళిబొట్టు వేరుగా వుండాలి, ఇది వాల్యుబుల్ అయిటమ్ (ఆర్నమెంట్) వున్నదా అని అంటున్నా, అంటే గొలుసు వున్నది, అది వాల్యుబుల్. ఇది తాళిబొట్టా, ఇది వాల్యుబులా, ఈ రెండు విషయాల్లో .

మ.1.10

దానిని వేరే విధంగా తీసుకుంటున్నారు. మేము ఎమెండుమెంట్సు చేస్తాము.

( తెలుగుదేశం పక్షం నుంచి అంతరాయం)

శ్రీ వై.వి. రాజేంద్రప్రసాద్ : తాళిబొట్టును అవమానిస్తున్నారు. జోక్సు చేస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : రాజేంద్రప్రసాద్ గారూ, ఆ పదాన్ని పదే పదే వాడుతున్నారు. అది చాలా డెలి కేట్ మేటర్.

( అంతరాయం)

శ్రీ కె. జానారెడ్డి : సక్రమంగా నిబంధనలు అన్ని చోట్లా అమలు జరగడం లేదు. కొన్ని చోట్ల ఇన్‌సిస్ట్ చేస్తే జరుగుతున్నాయి. నేను అన్ని జైళ్ల లోనూ తెలుసుకున్నాను. కొన్ని చోట్ల ఎలవ్ చేశారు.

కొన్ని చోట్ల వదిలేశారు. ఒక్కొక్కసారి యూనిట్ ఆఫీసర్ అప్లయ్ చేసుకోడంలో పొరబాటు జరిగిన పరిస్థితి. ఈ పరిస్థితిని గమనించి తగిన సూచనలు, సలహాలు ఇస్తాము. పొరబాట్లు జరిగితే చూస్తాం. ఈ రెండు అప్లికేషన్సులో ఈ పరిస్థితులు ఉంటే దీనిని సాకుగా తీసుకుని రాజకీయంగా ప్రదర్శన చేయాలనుకోవడం సరి కాదు. ప్రజలకు న్యాయం చేయాలిసిన అవసరం, బాధితులకు ఇబ్బంది కలగ కుండా చేయడం ప్రభుత్వం గుర్తిస్తుంది. మీరిచ్చే సూచనలు ఉంటే, అవసరం అయితే కొన్ని ఎమెండు మెంట్సు కూడా ఇచ్చి చేయడానికి ప్రయత్నం చేస్తాం. ఇప్పుడు నాగేశ్వర రావు గారు కలెక్టరు అంటే కలెక్టర్ అన్నాము. అంతకంటే పై ఆఫీసర్ అంటే డిఐజి ద్వారా విచారణ చేయించి నివేదిక తెప్పించి, ఎవరు ఎక్సెస్ ఉన్నా వారికి న్యాయం చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : ఒక క్లారిఫికేషన్ సార్.

MR.CHAIRMAN: The Minister said that he will depute an officer and get the report. What more do you want? You can not treat this House like a trial court.

శ్రీ దాడి వీరభద్రరావు : వారు రూల్సు చదివారు. అవసరమైతే ఎమెండుమెంట్సు తీసుకు వస్తాం అన్నారు. చాలా సంతోషం. మంగళ సూత్రం విషయంలో స్పష్టంగా ఆదేశాలు జారీ చేయాలి. అది టచ్ చేయకూడదు. అక్కడ జరిగిందేమిటంటే పోలీసులు తీయించారు. జైలర్ తీయించలేదు. జైలర్ కాకుండా ఎస్ఐ తీయించారు. దాని అర్థం ఏమిటి? ఎక్సెస్ బిహేవియర్ జరిగింది. సందేహం లేదు. డిఐజితో ఎంక్వయిరీ చేయించండి. పెండింగ్ ఎంక్వయిరీ ఎస్ఐని సస్పెండ్ చేస్తారా?

శ్రీ కె. జానారెడ్డి : అందరూ ఒకటే రకం, అయితే వాళ్లు మాట్లాడే తీరును బట్టి ఉంటుంది. ఇక ఎమెండుమెంటు అంటే తప్పకుండా ఎట్లా ఉండాలనేది ఎక్స్‌పర్ట్సుతో చర్చించుతాము. ఎం దుకంటే ఉదయం ఈ మాన్యువల్ చూసినపుడు, it was told that " all female prisoners whose husbands are alive, on religious grounds, be allowed to wear Mangala Sutras and all female prisoners who are not widows may be allowed to wear Nose Rings." విడోస్ కాకపోతే ముక్కు పోగు ఉండవచ్చు నన్నారు. ఈ మధ్య విడోస్ కూడా ముక్కు పోగు పెట్టుకుంటున్నారు. అందువల్ల ఆ ప్రమాదం వస్తుంది. అందుచేత ఎమెండుమెంటు చేయాల్సిన అవసరం ఉంటుంది. I will see. సభ్యులు కోరినట్లు హయ్యర్ ఆఫీసర్ చేత విచారణ చేయించి, నివేదిక వచ్చాక ఎవరన్నా ఎక్సెస్‌గా చేసి ఉంటే తప్పనిసరిగా చర్య తీసుకోవడం జరుగు తుంది.

శ్రీ దాడి వీరభద్రరావు : ఎస్ఐని సస్పెండ్ చేస్తారా?

MR. CHAIRMAN: It was not there.

శ్రీ దాడి వీరభద్రరావు : ఎమెండుమెంటు అవసరం లేదని మంత్రి గారు ఇప్పుడే చెప్పారు కాబట్టి, తాళిబొట్టు తీయడానికి వీలు లేదని అందులో ఉంది కాబట్టి, ఎస్ఐ ని సస్పెండ్ చేస్తారా? చేసి ఎంక్వయిరీ చేస్తారా?

శ్రీ కె. జానారెడ్డి: సభ్యులు గమనించండి. మంగళసూత్రం వద్ద ఎస్ఐ పాత్ర, ప్రమేయం లేదు. ఎక్కడో జరిగిన విషయానికి ఆ కసితో ఇక్కడికి రావద్దు. ఎస్కార్ట్‌గా పోతున్న మహిళా కానిస్టేబుల్ గతంలో ఆమెకున్న అనుభవాన్ని బట్టి అది 'తీసేయాలి, తీసేయాలి' అంది. మీ బంధువులు ఎవరికన్నా ఇచ్చుకోండి అని సలహా ఇచ్చింది. వెంట వచ్చిన బంధువులకు ఆరుగురు అక్కడే ఇచ్చేశారు. అయితే జెయిల్ దగ్గరకు వచ్చేసరికి ఇంకా ముగ్గురు మిగిలున్నారు. అక్కడ ' మీరు తీయలేదు, తీసివేయండి' అని చెప్పారు. ఈ లోపు వాళ్లు కూడా తీసి జెయిలర్‌కు అప్పగించారు. ఇన్‌సిస్ట్ చేయవలసిన అవ సరం లేకుండె. అయినా ఒక సీనియర్ ఆఫీసర్ చేత విచారణ చేయించి ఆ విచారణలో ఏదైనా ఎక్సెస్ చేసినట్లు తేలితే తప్పకుండా యాక్షన్ తీసుకుంటాం.

( అంతరాయం)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను మనవి చేసేది, విషయం ఏమిటంటే, ఒక గౌరవనీయులైన శాసనమండలి సభ్యుని పట్ల ఒక సందర్భంలో అవమానంగా ప్రవర్తించారు. ఆయనకున్న గౌరవం గాని, వారు ప్రాతినిధ్యం వహించి ఒక డెలిగేషన్‌గా వెళ్లి ఇచ్చే హక్కుకు గాని అడ్డం వచ్చారన్నది విషయం. దానిని సభ మొత్తం ప్రశాంతంగా ఆలోచించి ఒక నిర్ణయం తీసుకోవచ్చు. పెద్దలు నాగేశ్వర రావు గారు ఒక సలహా చెప్పారు. అంతకు ముందు రాజేంద్ర ప్రసాద్ గారు మాట్లాడుతూ పోలీసుల ప్రవర్తనను కలెక్టరు తప్పు పట్టిందన్నారు. బహుశా కలెక్టరు కూడా తప్పు పడితే ఆమె చేతనే అడిగించి, రిపోర్టు తెప్పిస్తే మంచిదని వారన్నారు. అది అంగీకారం కాదు అన్నారు మరలా. నాగేశ్వర రావు గారు చెప్పింది ఏమిటంటే, కలెక్టరు గారు కాకుండా ఇంకెవరినన్నా పంపించమన్నారు. నేను మనవి చేసేది, అక్కడ నుంచి మీరు గాని ఇక్కడ నుంచి మేము కాని చూసి చెప్పింది కాదు. అక్కడ సీనులో ఉన్న వాళ్లు ఉంటారు. అందుకని మీరు చెప్పిన మాట యదార్థమా, ఈ తోపులాటలో ఎట్లా జరిగింది, కానిస్టే బుల్సు తీసేశారా, మహిళా కానిస్టేబుల్స్ సలహా చెప్పారా – ఇవన్నీ కూడా ఒక ఉన్నతాధికారి చేత విచా రణ చేయించేటప్పుడు వచ్చే అంశాలు. ఇది ఇంతటితో ముగియలేదు. మీ కోరిక మేరకు ఎంక్వయిరీ చేయిస్తామన్నారు. దయచేసి అంతటితో ఆగితే ఫరవాలేదు. రాజేంద్రప్రసాద్ గారు కొంచెం ఉద్రేకంతో పోయి, రాజీవ్‌గాంధీని అడగండి అంటారు. ఇది న్యాయం కాదు కదా!

( శ్రీ వై.వి. రాజేంద్రప్రసాద్ నుంచి అంతరాయం)

రాజేంద్రప్రసాద్ గారూ, దయచేసి ఒకటి గుర్తు పెట్టుకోండి. హౌసులో మీరొక్కరే కాదు. మిగతా వారికి కూడా సమానమైన హక్కుంది.

MR. CHAIRMAN : Mr. Rajendra Prasad, do not raise slogans. I do not like raising slogan. You got a privilege in this august House to speak and that is why you are given a chance. But you can not use it to denigrate high personalities. This is wrong. Now, the Minister is on his legs. Kindly resume your seat.

శ్రీ కె. రోశయ్య : ఇటు నుంచి ప్రతిగా మరొకటి ఎవరన్నా అంటే మరలా వివాదం తప్ప, సమస్య పరిష్కారం కాదు. దయచేసి, అక్కడితో ఆపండి. వీరభద్రరావు గారు ఒక మాట అన్నారు. ఎస్ఐని సస్పెండ్ చేయమని.

మ.1.20

ఎంక్వైరీకి అంగీకరించిన తరువాత, యింక్వైరీ కాకుండా ఇవన్నీ అంటే ఎట్లా.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : మంత్రి గారు, మీరే మమ్మల్ని కామెంట్ చేస్తే ఎవరు రెస్క్యూకి వస్తారు.

శ్రీ కె. రోశయ్య : దయచేసి మీరు అర్థం చేసుకోండి. మధ్యలో నాగేశ్వరరావు గారు సలహా చెప్పారు. విచారణ చేయిస్తామని అన్నాము. దానికి ప్రభుత్వ అంగీకరించింది. విచారణ చేయిస్తా అన్నారు. ఆ విచారణద్వారా, ఎవరిపై చర్యలు తీసుకోవాలన్నది మరో సందర్భంలో మాట్లాడుకోడానికి అవకాశం ఉంటుంది. ఇప్పుడు మరో అంశాన్ని చర్చకు తీసుకొందాము. ఇక్కడే అక్రాస్ ది టేబుల్ తేల్చాలంటే, తేల్చే విషయం కాదు. ఇది చట్ట సభ. మన హద్దులను బాధ్యతలను గుర్తుంచుకొని దీన్ని ఇంతటితో వదిలివేయండి.

## గవర్నరు ప్రసంగంపై చర్చ (కొనసాగింపు)

శ్రీ మల్లు భట్టివిక్రమార్క : అధ్యక్షా, మొన్న గవర్నర్‌గారు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆ ప్రసంగం ద్వారా రాష్ట్రంలో జరుగుతున్న కార్యక్రమాలను, చెప్పిన మాటలను ఒకసారి గుర్తు చేసుకొంటే, స్వాతంత్ర్యం అంటే కేవలం రాజకీయ స్వాతంత్ర్యం కాదు. స్వాతంత్ర్యం అంటే రాష్ట్రంలో ఉన్న రాజకీయ ఆర్థిక, సామాజికి అసమానతలపై పోరాటం చేసి, ఈ అసమానతలను తొలగించాలనే లక్ష్యయంగా కూడా ఉండాలని పెద్దలు చెప్పిన మాటలను, గవర్నర్ గారు గుర్తు చేస్తూ చేసిన ప్రసంగం అది. ఆ దిశలో ఆ ఉన్నతాశయాలతో ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను చెప్పినప్పుడు, ఈ విషయాలను తెలుసుకొని, గవర్నర్ గారు చేసిన ప్రసంగాన్ని అభినందించకుండా ఉండలేకపోతున్నాను. రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల గురించి, అన్ని తరగతుల గురించి, ఆలోచించి, ప్రణాళికా బద్ధంగా చేస్తున్న కార్యక్రామాలను వారి ప్రసంగం ద్వారా ఉభయ సభలకు తెలియజేశారు. ప్రస్తుతం ప్రభుత్వం సాధించే ప్రగతి, లక్ష్యాలను, పేదరికం పైన, సామాజిక అసమానతలపైన పోరాటం చేసిన విషయాన్ని ఒకసారి తెలుసుకొవాలంటే, తప్పనిసరిగా, ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను, గతంలో ఉన్న అన్ని లెక్కలను బేరీజు వేసుకొని, కం ప్యారిటీవ్ స్టేట్‌మెంట్స్ చూస్తే, ప్రభుత్వం సాధించిన ప్రగతి బాగా కనిపిస్తుంది. లెక్కలు తక్కువగా ఉంటే, వారు సాధించిన లక్ష్యాలు తక్కువగా ఉంటే, వాటిని మనం గుర్తు చేసుకొంటే, వారిని మేము విమర్శిస్తున్నట్లుగా భావించకుండా, ఈ విధంగా ప్రభుత్వం ఏ విధంగా లక్ష్యాలను సాధించిందో అర్థం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

రాష్ట్రం సాధించిన ప్రగతి జి.డి.పి. ద్వారా సాధ్యమైనంత వరకు తెలుసుకొంటాము. రాష్ట్రంలో దేశ వార్షిక వృద్ధి రేటు కంటే కూడా రాష్ట్ర ం 8. 87 సాధించి ఈ రాష్ట్రం భారతదేశంలోనే ఒక ఉన్నతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దబడింది. అలాగే ఈ రోజు రాష్ట్రం సాధించిన వృద్ధి రేటు 2007-08 సూచినట్లైతే 10.37 % లక్షంగా సాధించి దేశ వార్షిక వృద్ధి రేటు కంటే డబుల్ డిజిట్స్‌లోకి వచ్చింది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించాలని కోరుతున్నాను. ఈ లక్ష్యం ఎంతో ఉన్నతమైనది. గత ప్రభుత్వ హయాంలో, 2004 సంవత్సరంలో, ఈ వృద్ధి రేటు కేవలం 5.79 శాతం మాత్రమే ఉంది. ఇప్పుడు 10.37 శాతంతో లెఖ్ఖ చూస్తే, ఈ రాష్ట్రం, ఈ దేశంలో ఎంత వృద్ధి సాధించిందో గవర్నర్‌గారి

ప్రసంగం ద్వారా అర్థమౌతుంది. ఈ రాష్ట్రం అవతరించిన నాటి నుండి నేటి వరకు, ఏ నాలుగు సంవత్సరాల్లో ఇంత వృద్ధి సాధించలేదని సభ దృష్టికి తెస్తున్నాను. రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల గురించి, అన్ని రంగాల గురించి, ఈ ప్రభుత్వం డా. రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో ఆలోచన చేసి, ప్రణాళికా బద్ధంగా మంచి సంకల్ప బలంతో పనిచేసింది. కాబట్టే, రాష్ట్రం అభివృద్ధి పథంలో ఈ లక్ష్యాన్ని చేరుకోడానికి సాధ్యమైంది. రాష్ట్రంలో ఉన్న అత్యధిక జనాభా వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉంది. వ్యవసాయం చేసుకొంటున్న రైతాంగం కానీయండి, పరోక్షంగా వ్యవసాయ కూలీలుగా ఉన్నా, వ్యవసాయరంగం మీద ఆధార పడిన వ్యవసాయ కూలీలు కానీయండి, అదే విధంగా పరోక్షంగా గ్రామస్థాయి ఉత్పత్తుల ద్వారా వచ్చే ఆహార ధాన్యాలు, పప్పు దినుసుల ద్వారా పరిశ్రమలు పెట్టి వ్యాపారాలు చేసే పారిశ్రామిక వేత్తలద్వారా కానీయండి , స్థూలంగా రాష్ట్రంలో అత్యధిక జనాభా ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ, వ్యవసాయ రంగం చుట్టూనే, అత్యధిక జనాభా తిరుగుతున్న వాస్థవాన్ని మనందరం గమనించాలి. ఈ రోజు ఈ వ్యవసాయ రంగంపై పూర్తిగా దృష్టి సారించి, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినఅనేక కార్యక్రమాల వల్ల ఇంత వృద్ధి రేటు సాధించగల్గామని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలు, వ్యవసాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటున్న పరిణామ క్రమంలో, రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటున్న కార్యక్రమాలు చూస్తే, రాష్ట్రంలో, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు... నిన్న పాలడుగు వెంకటరావు గారు మాట్లాడుతూ, రాజశేఖర రెడ్డి గార్ని ఒకప్పుడు పి.సిసి. ప్రెసిడెంట్‌గా, సి.ఎల్.పి. లీడర్‌గా చూశాను. ఈ రోజు ఒక మారిన మనిషిగా చూస్తున్నానని చెప్పారు. దీనితో నేను కూడా ఏకీభవిస్తున్నాను. ఆనాడు ఉన్న రాజశేఖరరెడ్డి గార్కి, ఈనాడు ముఖ్యమంత్రిగా, ఈ రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో, ఈ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు తేడా ఉందని చెప్పడంలో నాకు కూడా ఎటువంటి సందేహం లేదు. ఈనాడు పరిపాలన చేస్తున్న రాజశేఖరరెడ్డి గారు రాజకీయ నాయకుడిగా, ముఖ్యమంత్రిగా కాకుండా ఒక స్టేట్స్‌మెన్‌గా ఒక దిశ నిర్దేశకుడిగా రాష్ట్రంలోని ప్రజానీకం యొక్క సంక్షేమం కోసం ఆలోచన చేస్తున్నారు. రాష్ట్రంలో న్న అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి గురించి, గ్రోత్‌రేటు ఈ విధంగా సాధించగలిగామని తెలియజేస్తున్నాను. వ్యవసాయ రంగాన్ని తీసుకొంటే, కాలువలు...., కృష్ణా, గోదావరి వంటి జీవనదులు.. గోదావరి నది మీద మూడు వేల టి.ఎమ్.సి.ల నీరు వృధాగా పోతున్న వాస్తవాలు మనందరికీ తెలుసు. అలాగే కృష్ణా నదిలో నీరు పారుతూనే ఉన్నాయి. వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈ కృష్ణానది గత మూడు సంవత్సరాలుగా మారుతున్న పరిస్థితి కనీయండి.

మ. 1.30

ఇది అనేక దశాబ్దాలుగా ఈ జిల్లాల నుంచి ఈ నదులు పారుతూనే ఉన్నాయి అధ్యక్షా. కాని ఏ నాడూ కూడా ఏ ముఖ్యమంత్రీ ఆలోచన చేయనటువంటి విధంగా ఈ రాష్ట్ర ముఖ్య మంత్రి ఈ రోజు ఈ నదుల నుంచి నీళ్లను ఈ ప్రాంతాలకు మళ్లించి బీడుపోయినటువంటి, ఎండిపోయినటువంటి భూములన్నింటికీ కూడా సాగు నీరు అందించి సస్యశ్యామలం చేయాలనేటువంటి ఆలోచనతో , మహోన్నతమైన లక్ష్యంతో ఈ రోజు ఈ జల యజ్ఞం కార్యక్రమం తీసుకున్నారు.

MR.CHAIRMAN : Mr. Bhatti Vikramarka, You may continue your speech to-morrow Now House is adjourned to meet again at 10-00 to-morrow.

(At 1.32 p.m. The House adjourned to meet again at 10-00 a.m. on Thursday the 14th February, 2008.)

- - - - -